


**వివరాలు లోపలి పేజీల్లో..**

# పల్లెల్లో సంక్రాంతి శోభ

## నేడు భోగి పండుగ

పల్లెల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల నుంచి ప్రజలు తమ సొంతూళ్లకు చేరుకున్నారు. నేడు భోగి పండుగ నేపథ్యంలో ప్రజలు భోగి పండగ వేళ చలి కాచుకునేందుకు మంటలు పెడతాం. ఇంట్లోని పాత వస్తువులు అన్ని అందులో వేసి వెచ్చగా చలికాచుకుంటాం.


నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 13, జనవరి 2025 | 16 పేజీలు


- ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇంటి కల నెరవేరుతుంది
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- అధికారులు విధులని బాధ్యతగా నిర్వహించాలి
- రెవెన్యూ గ్రామాల వారీగా రికార్డులు పరిశీలన
- గ్రామ పంచాయతీ వారీగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల గుర్తింపు
- అనర్హులకి రైతు భరోసా ఇవ్వరాదు
- జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు





## సేద్యానికి యోగ్యమైన ప్రతీ ఎకరానికి..

# రైతు భరోసా

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జనవరి 12**

సేద్యానికి యోగ్యమైన ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయ్ ఆదిత్య భవన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు పై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు, శాసన సభ్యులతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో

2 లో..

# రణభూమిగా.. యాదాద్రి జిల్లా





2 లో..

- బీఆర్ఎస్ కార్యాలయంపై దాడులు
- ఫర్నీచర్ ధ్వంసం
- నిరసనలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ నేతలు
- మాజీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలింపు
- అశ్వమేధాలతో పటిష్ట భద్రత
- కాంగ్రెస్ శ్రేణుల వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ నేతల ఆందోళనలు
- యాదాద్రి జిల్లాలో ఉద్రిక్తత వాతావరణం
- అప్రమత్తమైన పోలీసులు





**భువనగిరి, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటున్న సంఘటనలు రణరంగంగా మారుతున్నాయి. ఏకంగా బీఆర్ఎస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు చేస్తూ ఏకంగా కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపై దాడులు చేసి అందులోని ఫర్నీచర్, అద్దాలను, టీవీ ఇతర

## దాడికి పాల్పడిన వారిని.. అరెస్ట్ చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**బీబీనగర్ జనవరి 12, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెంటనే అరెస్టు చేయాలని మాజీ ఎమ్మెల్సీ

2 లో..



## చతురాయన శత చండి యాగం

### పూర్ణాహుతి కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సీ ఎస్.శాంతికుమారి

**ఆలేరు జనవరి 12 ప్రభాతవార్త**

ఆలేరు మండలం కొలనుపాకలోని శ్రీమాతా పితృ గోక్షేత్రంలో జరుగుతున్న చతురాయతన సహిత శతచండి యాగానికి ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సీ ఎస్. శాంతికుమారి హాజరయ్యారు. చండి యాగంలో చివరి అంకంగా జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులతో కలిసి గోవులకు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. లోక కళ్యాణం కోసం చతురాయన శతచండి యాగాన్ని నిర్వహించిన



2వ పేజీలో...




## సేద్యానికి యోగ్యమైన ప్రతీ ఎకరాని రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

కలిసి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ మాట్లాడుతూ భూమి లేకుండా చాలా మందికి పాస్ బుక్ లు మంజూరు చేసారని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి వారికి రైతు భరోసా నుండి తొలగించాలని అధికారులకి సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని కూలీలకి సంవత్సరానికి 12000 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని లబ్దిదారులని జాగ్రత్తగా గుర్తించాలని, తలసరి ఆదాయం లో సిక్కిం తర్వాత తెలంగాణనే ముందంజలో ఉంది కానీ రేషన్ కార్డు దరఖాస్తులు చాలా వచ్చాయని వాటిని క్షేత్ర స్థాయి లో పరిశీలిస్తూ అర్హులకి మాత్రమే నూతన కార్డులు జారీ చేయాలని అధికారులకి సూచించారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో పేదల సంక్షేమం, అభివృద్ధి చేయటమే మొదటి ధ్యేయం అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో ప్రజల వద్దకే పాలన తీసుకొచామని అధికారులు విధులని భాద్యత తో నిర్వహించాలని సూచించారు. గత ప్రభుత్వం పదేళ్ళ కాలంలో నల్గొండ నియోజకవర్గం లో 797 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రమే ఇచ్చారు కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకి ఇవ్వలేదని కానీ ఈ ప్రజా ప్రభుత్వం లో ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లులు మంజూరు చేసి పేద వారి ఇంటి కల నెరవేరుస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా గుర్తించి మంజూరు చేయాలని అధికారులకి సూచించారు. ఆర్థికవేత్త,స్వర్గీయ మన్మోహన్ సింగ్ ఆలోచనతో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం భూమి లేని కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రెండు విడతలలో 12000 ఇస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు కలెక్టర్లు బాగా పనిచేస్తారని వారికి అధికారులు సహకరించి పేదల సంక్షేమం కోసం ఏ ఒక్క అర్హుని వదలకుండా అన్ని పథకాలు అందేలా చూడాలని అలాగే నల్గొండ జిల్లాని ప్రధమ స్థానం లో ఉండేలా చూడాలని సూచించారు. తదుపరి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ఒక్క సంవత్సరం కాలంలోనే 40 వేల కోట్ల రూపాయాలతో రైతు సంక్షేమం చేపట్టడం జరిగిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రణాళిక బద్దంగా ప్రజలకు మాట ఇచ్చినందుకు మహాలక్ష్మి పథకం ,

రైతు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ,500 రూపాయలకె గ్యాస్ లాంటి పథకాలు అమలు చేశామని 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ జనవరి 16 నుండి 20 వ తారీఖు వరకు రెవిన్యూ గ్రామాల వారీగా రికార్డులు పరిశీలించి జనవరి 21 నుండి 24 వ తారీఖు వరకు ప్రతి గ్రామ పంచాయతీ వారీగా గ్రామ సభలు నిర్వహించి భూమి లేని వారిని, భూ సేకరణ చేసిన భూములని, గుట్టలను, లే అవుట్ లని,నాలా కన్ వర్షన్ చేసిన భూములను గుర్తించి వారి పేర్లను రైతు భరోసా పథకం నుండి తొలగించాలని ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలున్న రైతులకి రైతు భరోసా ఇవ్వాలని అధికారులకి సూచించారు.

ఏ ఒక్క అనర్హులకి రైతు భరోసా ఇవ్వకుండా అధికారులు శ్రద్ధ తో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉంటే అత్యవసరం ఉన్న వారిని గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తదుపరి మిగిలిన వారికి వచ్చే సంవత్సరం మరి కొంత మందికి మంజూరు చేయాలని

ఇలా నాలుగు సంవత్సరాలలో అందరికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కి ఎక్కువ ఇండ్లు వచ్చేలా ముఖ్యమంత్రి ద్వారా ప్రయత్నిస్తామన్నారు. సంక్షేమ పథకాలు పెదాలకి అందేలా అధికారులు నిబద్దతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు.

తదుపరి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అడిగిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సందేహాలను మంత్రులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,శాసన సభ్యులు బాలు నాయక్, నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, జై వీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి,

నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంతరావు, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు,ఆర్డివోలు,తహసీల్దార్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు, ప్రతి ఆరోపణలతో రణభూమిగా మారిన యాదాద్రి జిల్లా

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు అడ్డుకుని తీవ్ర నిరసనలు తెలిపే ప్రయత్నాలు చేస్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. దీంతో జిల్లా కేంద్రంలో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తు ందోనని అప్రమత్తం అయిన జిల్లా పోలీసు అధికారయంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా అశ్వమేధ దళంతో ప్రత్యేక గస్తీ నిర్వహించారు. ఇదిలా ఉండగా గురువారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆలేరు ఎమ్మెల్యే భూదందాల్లో సెటిల్మె ంట్లు చేస్తున్నారని బీర్ల అయిలయ్యపై ఆరోపణలు సంధించారు. ఇదిలా ఉండగా ... ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మండలం జాతరపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన సందర్భంగా భూదందాల ఆరోపణలపై స్థానిక విలేకర్లు ప్రశ్నించగా ... తనదైన శైలిలో స్పందించి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలపై ప్రతి ఆరోపణలు చేశారు. చేసిన ఆరోపణలు రుజువు చేస్తే ఏకంగా తన పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే మాజీ ఎమ్మెల్యే రాజకీయ సన్యాసం పుచ్చుకోవాలంటూ సవాల్ విసరడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య విభేధాలు తార స్థాయికి చేరాయి. శనివారం రాష్ట్ర టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేస్తూ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన ఆరోపణలు ఎటువంటి అవాస్తవం లేదని, మరికొన్ని ఆరోపణలను స్థానిక ఎమ్మెల్యేపై గుప్పించారు. దీంతో అటు ఆలేరు నియోజకవర్గంలో, జిల్లా కేంద్రమైన భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య మనస్పర్ధలు మరింత ఉద్రిక్తత వాతావరణానికి తావించినట్లు అయ్యింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎవరి ప్రచారాన్ని వారు కొనసాగిస్తూ పోలింగ్ సరళిని ముగించారు. ఏడాది కాలంగా జిల్లాలో ఎటువంటి రాజకీయ అలజడులు లేకపోయినప్పటికి గత మూడు, నాలుగు రోజుల నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు తారాస్థాయికి చేరుతుండడంతో జిల్లాలో రాజకీయ పరిణామాలు ఉద్రిక్తంగా మారుతున్నాయి. పరిస్థితులు చెయ్యి దాటకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. ఇదిలా ఉండగా ... బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల చేశారని ఆరోపిస్తూ పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతో పరిస్థితి రాష్ట్ర స్థాయికి చేరింది. ప్రశాంత వాతావరణంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల ఆరోపణలు, ప్రతి ఆరోపణలతో గ్రామస్థాయి నేతల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయి. నివురగప్పిన నిప్పులా ఉన్న వైరుధ్యాలు ఎప్పుడు ఎటువైపు దారి తీస్తాయో తెలియని గందరగోళ పరిస్థితులు చోటుచేసుకోవడంతో పోలీసు యంత్రాంగం కంటి మీద కనుకుపాటు లేకుండా అప్రమత్తమై గట్టి నిఘా ఏర్పాట్లను పర్య వేక్షిస్తున్నారు.

## చతురాయన శత చండి యాగం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీమాతా పిత్రు గోక్షేత్రం నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మశ్రీ పులి సీతారామశర్మ ఆధ్వర్యంలో 16 మంది రుత్వికులతో ఐదు రోజుల పాటు యాగం జజరగగా.. ఆదివారంతో యాగం ముగిసింది. యాగానికి పలువురు పీఠాధిపతులు, వేద పండితులు, ప్రవాస భారతీయులు, రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఏసీపీ పి.రమేష్ కుమార్, ఎస్ ఐ రజినీకార్,



తహసీల్దార్ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్రాంతి శోభ

### నేడు భోగి పండుగ

**చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త**

సంక్రాంతి అంటే పల్లె పండగ. ఇంటి వాకిలి ముందు అందమైన రంగవల్లులు వేసి ఆకాశంలోని హరివిల్లును నేలపైకి దింపేందుకు ఆడపడుచులు ఆనందంగా సొంతూళ్లకు వస్తారు. రంగు రంగుల గాలి పటాలను ఆకాశంలోకి ఎగిరేసి కేరింతలు కొట్టేందుకు పిల్లలు సెలవుల్లో అమ్మమ్మ, నాయనమ్మల దగ్గరకు తరలివచ్చారు. ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ పల్లె పండగ నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. పండగ కోసం ఒకటి, రెండు రోజులు సొంతూళ్లకు వచ్చి సేదతీరుతారు. ఈ సమయమంతా వృధా అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఈ పండగ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఇవి పోటీ పరీక్షల కోసమే కాదు, జీవిత పాఠాల్లాగా కూడా ఎంతో ఉపకరిస్తాయి.

**భోగితో.. కొత్త ఆలోచన**

భోగి పండగ వేళ చలి కాచుకునేందుకు మంటలు పెడతాం. ఇంట్లోని పాత వస్తువులు అన్ని అందులో వేసి వెచ్చగా చలికాచుకుంటాం. అలాగే అభ్యర్థులు దీన్ని ఒక పాఠంగా తీసుకోవాలి. మీ బుర్రను తొలిచే ప్రతికూలమైన పాత ఆలోచనల్ని మంటల్లో వేసేసినట్టు మనుషులలోనే దహించి వేయాలి. పోటీ పరీక్షల్లో ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండాలి.

**ముగ్గు.. ఏకాగ్రత**

పండగ వేళ ఆడపడుచులు ముగ్గులు వేస్తూ పోటీ పడతారు. ఎంతో ఏకాగ్రతతో చుక్కలు కలిపి ఏమాత్రం తేడా రాకుండా జాగ్రత్తపడతారు. అలా విద్యార్థులు పూర్తి ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలి. ముగ్గు వేసే మహిళలకు కొండంత ఓపిక ఉంటుంది. అభ్యర్థులు కూడా అలా ఉంటేనే విజయం సొంతమవుతుంది.

## దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి..)

కర్నే ప్రభాకర్ డిమాండ్ చేశారు. భువనగిరి లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి నిరసనగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునివ్వగా భువనగిరి పట్టణంలో ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్లు తో పాటు పలువురు మాజీ జిల్లా మండల ప్రజా ప్రతినిధులను, జిల్లా మండల నాయకులు అరెస్ట్ చేసి బీబీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టులకు నిరసనగా ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణను తెచ్చిన కెసిఆర్ నాయకత్వంలో దాదాపు పది సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందినప్పటికీ, దురదృష్టకరమైన చిన్న ఏమరపాటు పొరపాటున ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఇవాళ సంవత్సరకాలంలోనే తెలంగాణ అంతా కూడా దుర్భిక్షంగా మారిందని అన్నారు. పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి అభివృద్ధి జరిగిందని తెలిపారు. పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఈ రాష్ట్ర సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే అనేక అక్రమ అరెస్టులు, అక్రమంగా ఇబ్బందులు పెట్టడం ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి, దాని కొనసాగింపుగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయలపై పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గతంలో 10 సంవత్సరాల కాలంలో ఏ పార్టీ కార్యాలయాలపై, ఏ ఒక వ్యక్తులపై అక్రమ కేసులు పెట్టినది లేదు అని అన్నారు. గతంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుంచి వచ్చిన పదాలు, వాడిన పదాలను, రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుండి వచ్చిన ఉచ్చరణ పదాలను గుర్తు చేస్తూ ఏ అభివృద్ధి చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మా జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడారని అన్నారు. అది సహించని కొంతమంది కాంగ్రెస్ చిల్లర మూకలు, అల్లరి మూకలు స్థానిక ఎమ్మెల్యే ప్రోత్బలంతో జిల్లా పార్టీ కార్యాలయం పై పోలీసుల ముందే దాడులు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో భువనగిరిలో శాంతియుతంగా ధర్నా చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం, నియంతత్వం అని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దుర్మార్గాన్ని అడ్డుకట్ట వేస్తూ కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దుర్మార్గాలను, అక్రమాలను శాంతియుతంగా అడ్డుకుంటామని తెలిపారు. అతి త్వరలోనే ఈ ప్రభుత్వంపై ప్రజల నుండి వచ్చే తిరుగుబాటు అడ్డుకోలేరని అన్నారు.

## భువనగిరిలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితి

### పట్టణ నలువైపులా పోలీసుల భారీ బందోబస్తు

### మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ అరెస్ట్

**భువనగిరి రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ యువజన నాయకులు దాడి చేసి ధ్వంసం చేయడాన్ని నిరసిస్తు ఆదివారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద బిఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం నుండే పోలీసులు భువనగిరి పట్టణ నలువైపులా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పట్టణంలోకి వచ్చే దారుల వద్ద పోలీసులు పహారా ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని పరిశీలించి పంపించారు. బిఆర్ఎస్ నేతలు పోలీసుల కన్నుగప్పి వినాయక చౌరస్తా వద్దకు చేరుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డగించి అరెస్టు చేశారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ లు నల్ల కండువాలతో ధర్నా చేయడానికి వస్తుండగా వారిని అడ్డుకోగా పోలీసులకు బిఆర్ఎస్ నాయకులకు వాగ్వాదం పెరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. పైళ్ల శేఖర్ రెడ్డి, కర్నే ప్రభాకర్ లను అరెస్ట్ చేసి బీబీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాకు ఉపక్రమించగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, కుతాడి సురేష్, జక్క రాఘవేందర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, అజిముద్దిన్, టిఆర్ఎస్ యూత్ నాయకులు పెంట నితీష్, నాగారం సూరజ్, పట్టణ, మండల నాయకులు వున్నారు.

# అక్రమ అరెస్టు అప్రజాస్వామికం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త , జనవరి 12*

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో బి.ఆర్.యస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టు ను ఖండిస్తూ ఉమ్మడినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆదివారం నిరసన చేపట్టారు.అనంతరం హిల్ కాలనిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నిన్న జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా కార్యాలయం పరిశీలించుటకు వెళ్తున్న క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి,ఏడాది పూర్తిగా వచ్చింది. శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,హైడ్రా పేరుతోటి మూసి పరిరక్షణ అనేటువంటి కారణం చూపించుకుంటూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీసులతో కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ల మీద, బిఆర్ఎస్ పార్టీ శిబిరాల మీద పోలీసుల సమక్షంలో దాడులు చేస్తున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.అని అన్నారు. ముఖ్య మంత్రి సొంత నియోజక వర్గం కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ఫార్మా కంపెనీకి, భూసేకరణ విషయంలో అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురి చేశారు.వీరికి అండగా నిలిచిన మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి,దాదాపు 30 రోజులు అక్రమంగా జైల్లో పెట్టి,తప్పుడు కేసులు తప్పుడు ఆరోపణలు పెట్టి, జైల్లో నిర్బంధించారు.



ఈరోజు మాజీ శాసనసభ్యులను భువనగిరిలో తలపెట్టి నటువంటి కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో ఎవరి వారిని అక్రమ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం,అన్నారు.ఈ సమావేశంలో నందికొండ మున్సి పాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ హిరేకార్ రమేష్ జీ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సభావత్ చంద్రమోళి నాయక్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం,సల్లోజు శేఖార చారి,షేక్ షరీఫ్,ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ మక్సూద్,నకిరేకంటి సైదులు,షేక్ జిలానీ,అర్జున్, దుబ్బ ముత్తయ్య,హాజీ, హాజర్,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

**పీఏ పల్లి లో ఉత్సాహంగా 25 మంది యువకులు రక్తదానం**

**250 మందికి ఉచిత వైద్య సేవలు,**

**మందులు పంపిణీ యువత కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధిలో ముందు నడుద్దాం**

**సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

**పెద్ద అడిశర్లపల్లి,12 జనవరి,ప్రభాతవార్త:** నేటి యువత సమాజంలో స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని నల్లగొండ జిల్లా లైన్స్ క్లబ్ అధ్యక్షులు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు, ఆదివారం నాడు స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, నల్లగొండ రివర్ నిమ్స్ సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా 25 మంది రక్తదానం చేయడం జరిగింది, మండలంలోని 250 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరఫరా చేసినారు, అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందించడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు, ప్రజలకు ఎలాంటి వైద్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్య సేవలు శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు, గ్రామంలోని



యువత చెడు మార్గాల్లో ప్రయాణించకుండా ఎంతోమంది మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడుస్తున్నప్పుడే మన తల్లి దండ్రులకు, మన గురువులకు మన ఊరుకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు, గ్రామంలోని యువత ఒకటిగా కలిసి గ్రామ అభివృద్ధి చేయడంలో ముందుండాలని ఆయన కోరారు, గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, బొల్లి గొర్ల కొండల్, బొడ్డుపల్లి మహేందర్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, గొర్ల శ్రీనివాస్, పేర్ల లక్ష్మయ్య, పోతేం గోవర్ధన్, సంకు జానారెడ్డి, గుండెబోయిన నగేష్, బొల్లి గొర్ల కోటేష్, నరసింహ, చిట్టి మల్ల దుర్గయ్య, నాగార్జున చారి, అనిల్, కొండల్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు,

## స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 12:*



స్వామి వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద సైదులు రావు గౌతమ్ అన్నారు. ఆదివారం అనుమల మండలం నాయుడుపాలెం గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ధైర్యంగా, భయం లేకుండా యువత సరైన లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో, కార్యదీక్షతో కృషి చేయాలని స్వామి వివేకానంద భారతీయ యువతను తన జీవితాంతం మేల్కొలిపిన గొప్ప మానవతావాది, స్ఫూర్తి ప్రదాత అని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎ.ఎస్.ఐ.యడవెల్లి సోమశంకర్, రామకృష్ణారావు, యడవెల్లి సునీత, యడవెల్లి రమేష్, మేగావత్ రామచంద్ర నాయక్, మణితేజ్, శాలిని, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

*కొండ మల్లె పల్లి ప్రబాత వార్త జనవరి 12*



జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో ఆదివారం జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానంద జయంతి వేడుకలకు జన చైతన్య యువజన సంఘం యువకులతో పాటు రాజకీయ పార్టీల నేతలు హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభలు సమావేశాలు పాదయాత్రలు సద్భావన పరుగులతో స్వామి వివేకానంద ప్రవచించిన బోధనల ఆవశ్యకత గుర్తుచేశారు.జాతిని జాగృతం చేసిన వివేకానందుని బోధనలు నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన నాయకులు షేక్ ఫయాజ్, కొండమీది శంకర్, కొత్తగొల్ల నరసింహ యాదవ్, నేతాళ్ళ నాగరాజు, మహేష్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు బోడ యాదయ్య యాదవ్, ఆదిరాల రాము, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ బొడ్డుపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ పంచాయితీ సెక్రటరీ మారం వెంకట్ రెడ్డి, ఆదిరాల రమేష్, గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు


### మహిళ మెడలో గొలుసు చోరీ

*కోదాడ, జనవరి 12, ప్రభాతవార్త:*

పట్టపగలే ఒక మహిళ మెడలో గొలుసు చోరీ చేసిన సంఘటన పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నయా నగర్ లో నివాసముంటున్న నల్లమోతు రమ అనే మహిళ తన ఇంటి ముందు గోరింటాకు కోస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఒక వ్యక్తి పరిసరాలను గమనిస్తుండగా మరొక వ్యక్తి రమ మెడ నుండి ఆరు తులాల బంగారపు గొలుసును లాక్కొని వెళ్లినట్లు తెలిపారు. స్థానికులు గమనించి పట్టు కునేందుకు ప్రయత్నించగా పట్టుకోలేకపోయారని బాధితురాలు తెలిపింది పట్టణంలో చైన్ స్నాచింగ్ లు ఎక్కువగా అవుతున్నాయని పట్టణ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### పంచాయతీ కార్మికుడి మృతి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



త్రిపురారం గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కొడదల సత్తిరెడ్డి (56) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్ గురైన హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, కోడిరెక్క రాజేందర్,గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు పో లే సాంబయ్య సంతాపం వ్యక్తం చేశారు.

### ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

*.మాడుగులపల్లి, జనవరి 12 ప్రభాత వార్త.*



మండలంలోని, ఆగమోత్కూర్ గ్రామ పంచాయతీ వర్కర్, గంజి పాపయ్య (45),తండ్రి లింగయ్య, విధులలో భాగంగా ఆదివారం నాడు, చిన్నగూడెం నకు, వాటర్ ట్యాంకర్ ను తీసుకుని తిరిగి వస్తున్న క్రమంలో, మూల మలుపు వ ద్దట్యాంకర్ రాయి ఎక్కడంతో ట్రాక్టర్ బోల్తాపడి ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుడిని పోస్టు మార్టం నిమిత్తం, మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, బంధువులు, స్థానికులు తెలిపారు.మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు, ప్రమాదానికి గల, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఆటోను డీకోట్టిన కారు

*మోటకొండూర్ ప్రభుత్వ వార్త జనవరి 12*





మోత్కూరు రాయిగిరి ప్రదాన రహదారి లో మండల పరిధిలోని కాటపల్లి వద్ద ఆటోను ఢీ కొట్టి రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన కారును కారు డికోట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న 9 మందికి తీవ్ర గాయాలు అయినాయి. గాయపడ్డ వారు గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామ వాసులుగా గుర్తించారు.క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు.ప్రమాదం జరిగిన వారిలో గర్భిణీ స్త్రీ ఉన్నట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పాండు తెలిపారు.

## సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన వర్రా వెంకట్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త,జనవరి 12:** హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు నిర్మల స్కూల్ నుండి ముత్యాలమ్మ గుడికి వెళ్లే రహదారిలో మున్సిపాలిటీ నిధులు లక్ష రూపాయలతో నిర్మిస్తున్న సుమారు 25 మీటర్ల సిసి డ్రైన్, కల్వర్టు, సిసి రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకటరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు.

# అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభుత్వం

*నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త*

భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన నేపథ్యంలో ధర్నాలో భాగంగా భువనగిరి వెళుతున్న మండలంలోని భారత రాష్ట్ర సమితి నాయకులను ఆదివారం నడిగూడెం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పార్టీ కార్యాలయం పై దాడులకు పాల్పడటం ప్రజాస్వామికమన్నారు. ఈ సందర్భంగా మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ము భారత రాష్ట్ర సమితి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ ఉద్యమాలను అణిచివేస్తుందన్నారు. కాంగ్రెస్ ది దాడుల సంస్కృతి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని వెనుకకు తగ్గేదే లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ నాయకుల పై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతల ఆంజనే




యులు గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, పోలంపల్లి వెంకటేశ్వర్లు దున్న సుధాకర్ కలకొండ పిచ్చయ్య దొడ్డి నరసింహారావు జొన్నలగడ్డ వీర గోవింద బొల్లం శ్రీనివాస్ రవి గంగరాజు కూరాకుల కృష్ణమూర్తి కాసాని శ్రీనివాసరావు ఎస్కే జలీల్ బుడే సాబ,మేకల వీరబాబు పాల్గొన్నారు.

# పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**అధికారులు తీరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**



**అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:** మండల పరిధిలోనీ త్రిపురవరం గ్రామ పంచాయతీలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూప ుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్,గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి.పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది.ఈ విషయంపై ఎన్నిసార్లు సంప్రదించిన విద్యుత్ అధికారులు గ్రామ పంచాయతీ అధికారులపై గ్రామపంచాయతీ అధికారులు విద్యుత్ అధికారులపై ఇరువురు ఒకరిపై ఒకరు తమకు సంబంధం లేదని చెప్పు కొస్తూ స్పందించకపోవడం శోచ నీయం. గ్రామాల్లో వీధిలైట్లు నిత్యం వెలగడంతో అనేక ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగక చీకట్లోనే ప్రజలు బిక్కుబిక్కుమంటూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో ప్రత్యేక లైన్‌లు ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది.ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తున్న.. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆన్ ఆఫ్ స్విచ్లు లేక గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి.ఈ భారాన్ని తిరిగి ప్రజల మీదే రుద్దుతారని వారు ఆరోపిస్తున్నారు.అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ

*కోదాడ, జనవరి 12, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాదరెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఒకటవ వార్డులో రూ ఎనిమిది లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేయనున్న రోడ్డు నిర్మాణ పనులకు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ నంబూరు సూర్యం ఇర్లా సీతారామిరెడ్డిలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు ఏ గ్రామంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలన్నా తక్షణమే వాటి మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేస్తుందన్నారు



కాపుగల్లు గ్రామంలో ఒకటవ వార్డులో రహదారి పరిస్థితి పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు ఇదే కాకుండా గ్రామం లో ఇతర అంతర్గత రహదారులకు సైతం ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలె బోయిన రాజు కాసాని రామారావు కాసాని ధనయ్య చల్ల నరసయ్య లింగయ్య అప్పారావు వీరబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలను పాటించని బస్సులపై జరిమానా

*కోదాడ, జనవరి 12, ప్రభాతవార్త:*



జాతీయ రోడ్డు భద్రత మాత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్పోస్ట్ వద్ద ప్రైవేటు బస్సులను తనిఖీలు చేసి నిబంధనలను పాటించని బస్సులపై పన్నులు మరియు కాంపౌండింగ్ ఫీజులు కలిపి రూ. 184130 ల జరిమానాలను విధించారు. అదేవిధంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబంధనలపై వాహన యజమానులకు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం బి ఐ శ్రీనివాస్ ఏ ఎం వి ఐ లు సాయి ప్రసాద్ కానిస్టేబుల్స్ చిన్ని బాబు అశోక్ దేవేందర్ చెక్ పోస్ట్ సిబ్బంది నాగరాజు రాజకుమార్ సైబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు ప్రారంభం

*నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త*

మ్తండలంలోని కాగిత రామచంద్రపురం నుండి బరాకత్గూడెం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రామచంద్రాపురం నుండి రహదారిని విస్తరించేందుకు గాను రెండువైపులా కంపచెట్లను తొలగిస్తున్నారు. మునగాల మండలం బరకత్ గూడెం నుండి రామచంద్రాపురం మీదుగా ఎంతోమంది నిత్యం ఖమ్మం వెళ్లి వస్తుంటారు. సింగిల్ రహదారి కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోజురోజుకు రద్దీ పెరుగుతుంది. ఈ క్రమంలో గత డిసెంబర్ మాసంలో రాష్ట్ర మంత్రి నలమా ద ఉత్తమ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో అధికారులు డబల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తిగా వించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డు వెడల్పుతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగనున్నాయి. నిత్యం ఈ రహదారి గుండా నడిగూడెం, మునగాల, చిలుకూరు మండలాలకు చెందిన ఎంతోమంది ప్రయాణికులు ఖమ్మం వెళ్లి వస్తుంటారు. త్వరలో ఇబ్బందులు తొలగనచ" 4 విలిబి.






# జాతీయ యువజన దినోత్సవం

*నడిగూడెం, జనవరి 12, ప్రభాతవార్త*



స్థానిక కొల్లు లక్ష్మీ నర్సమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథక యూనిట్ల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశలా చాటిన చైతన్య మూర్తి వివేకానందుడని, అతని ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జాన్ పాషా, శ్రీధర్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి ఏ ఆర్ ఎస్సై ఉపేందర్

*మునగాల జనవరి 12 ప్రభాతవార్త*



వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి ఏ ఆర్ ఎస్ ఐ ఉపేందర్ అన్నారు. మండల పరిధిలోని నరసింహుల గూడెంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ ఏడవ వార్షికోత్సవం గ్రామ మేనిఫెస్టో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ అవునత్యాన్ని భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు.చెడు మార్గాలకు దూరంగా ఉంటూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెద్ది నాగరాజుగౌడ్ ప్రధాన సలహాదారు మాజీ యూత్ అధ్యక్షులు తొండల.శ్రీకాంత్, గ్రామ యువనాయకులు మెంటెబోయిన.కృష్ణ ,మాజీ అధ్యక్షులు,ముసుకు రాజేష్ అధ్యక్షులు మజీద్, ఉపాధ్యక్షులు ముసుకు.ఫణిందర్, మూసుకు అనిల్,ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దోడ్ల మహేష్, వినయ్ ,పెద్ది.సంపత్, పెద్ది. భీముడు, పెద్ది .సురేష్, చింతలపాటి అనిల్, కొప్పెర క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులకు ముందు పోవాలి

**మునగాల జనవరి 12 ప్రభాతవార్త** వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు పోవాలని మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు అన్నారు . ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యువత చెడు మార్గములకు ఆకర్షితులు కాకుండా వివేకానంద స్ఫూర్తితో జీవితంలో ముందడుగు వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ శారీరకంగా మానసికంగా మేధోసంపన్నంగా ఆత్మస్థైర్యంతో విజయాలు సాధించాలన్నారు. పిరికితనమే అపజయానికి మొదటి మెట్టు అన్నారు. ఆత్మకు ఆధ్యాత్మికతకు మించిన గురువు లేరన్నారు. విద్యార్థులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బి.ఆర్.ఎస్. నాయకుల ముందస్తు అరెస్ట్

*ఆత్మకూరు(ఎం) జనవరి 12 ప్రభాతవార్త:*

భువనగిరిలోని బి. ఆర్.ఎస్. జిల్లా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని దృష్టిలో ఉంచుకొని ఆత్మకూర్ మండల బి.ఆర్.ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఇట్టి అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు బీసు.చందర్ గౌడ్ నాయకత్వంలో ఆత్మకూర్ మెయిన్ రోడ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ఎక్కడ లేని అలజడులు గాని, అక్రమ అరెస్టులు గాని లేవని,కానీ నేడు తప్పుడు హామీలతో అధికారాన్ని చరబట్టి తెలంగాణని ఆగం చేస్తున్నారని , ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలతో రౌడీయిజం చేస్తున్నారనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ఇచ్చిన హామీల పై దృష్టి పెట్టకుండా ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తున్న బి.ఆర్.ఎస్.నాయకులపై,కార్యకర్తలపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు.ఇలాంటి దాడులు కొనసాగితే ప్రతి దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారినీ వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశార ు.దాడి చేసిన వారిని వదిలేసి తమను అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అనా న్నరు.ఈ



కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు, యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మండల నాయకులు పంజాల వెంకటేష్, కొండపల్లి అబ్బ సాయిలు, సోలిపురం అరుణ, అజీముద్దీన్, కాలే మల్లేష్, ఏనుగు వెంకటరెడ్డి,గజ్జెల్లి పరుశురాములు, ఆకుల వెంకయ్య, కొల సత్తయ్య మల్లెల పర్వతాలు,కావటి స్వామి, యువజన నాయకులు ప్రతి కంఠం శాంతన్ రాజు, విద్యార్థి నాయకులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, చుంచు నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్, గట్టు శంకర్, నాతి రాజు,నాతి స్వామి, మజ్జిగ రాంబాబు,తిరుమల్ రెడ్డి, బూడిద స్వామి, వెంకన్న ఉపేందర్ రెడ్డి, విద్యార్థి యువజన నాయకులు గడ్డం సతీష్,ఎండి అహ్మద్,గట్టు విశాల్, గజ్జెల్లి మహేష్,లోడి ఉపేందర్,కొమ్మ రాజుల శ్రీను, లోడి మధు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

*: ఆత్మకూరు(ఎం) జనవరి 12 ప్రభాతవార్త:*

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.భారతదేశ సంస్క ృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడనీ,తన బోధనలతో జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం నిర్వహిస్తున్న సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, బహుమతుల దాత పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి



ఇంద్రారెడ్డి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య ,రంగ సత్యనారాయణ,రంగ శ్రీను, వంగ శ్రీనివాస్,పంజాల క్రిష్ణమూర్తి, బుషిగంపల శివనారాయణ, యువజన సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,పాశం శేఖర్,మజ్జిగ వెంకన్న,పోలెపాక ఉప్పలయ్య, నాతి రాము, ఎండీ జాన్,తొండల అనిల్,పంజాల వివేక్,పంజాల మణికంఠ,మరాఠీ దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ జనవరి 12 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రెస్ మీట్లో మాట్లాడుతూ స్థాయిని మించి రాష్ట్ర ముఖ్యమంత్రిపై పదేపదే అనుచిత వాక్యాలు చేయడంతో ఎన్ఎస్ యుఐ యువకులు ఆవేశానికి లోనై దాడి చేశారని సీనియర్ నాయకులు మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఇలాంటి



సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పార్టీ సీనియర్లు గమనించాలని, ప్రతిపక్ష హోదాను సరైన మార్గంలో, సరైన భాషలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్ ఆవేష్ చిస్తీ, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,పి ప్రమోద్ కుమార్, బర్రె జాంగిర్, టీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం

*మోత్కూర్ జనవరి 12 ప్రభాతవార్త*

. ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ 17 వ వార్షికోత్సవ సందర్భంగా బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈరోజు ఉదయం పుణ్యవచనం, గణపతి పూజా, హోమం నిర్వహించారు.మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కు ంకుమార్చన చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు పార ంనంది లక్ష్మణ మూర్తి శర్మ శాస్త్రోక్తంగా పెద్దమ్మ తల్లి, నాగ దేవత,సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, నవ గ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వ హించారు.అనంతరం హోమం కార్యక్రమం నిం ర్వహించారు.ఈ కార్య క్రమంలో ముదిరాజ్ సంఘం అధ్య



క్షుడు మన్నే భీమయ్య, ఉపాధ్యక్షుడు మొలకల రమేష్ మన్నే వెంక టేష్, బండారు చిరంజీవి, కోమటి లింగయ్య,బొల్లేపల్లి వీరేశ్, బంగపట్ల సత్యనారాయణ, కోమటి జనార్ధన్,బుంగపట్ల శ్రీహరి, నారబోయిన ఉపేందర్, బుంగపట్ల మత్స్యగిరి, జినుకల మత్స్య గిరి, కోమటి మణి, గణేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ఆత్మకూరు(ఎం) జనవరి 12 ప్రభాతవార్త:*



మండలంలోని కూరెళ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరికి ఒకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమ శిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ జరుపుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి స్కూల్ కి ఆర్చ్ కట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్కూల్ కి ఏమైనా చిన్న సమస్యలు ఉంటే తమ వంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాష బోయిన ఉప్పలయ్య,తడిసిన మల్లారెడ్డి, సామ అశోక్ రెడ్డి,కలవల వెంకటేష్, ఎరుకల రవి,బండి ఉప్పలయ్య, ఎరుకల అరుణ్ కుమార్,కొట్టూరు నవీన్ కుమార్, కొంపెల్లి వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు

*బీబీనగర్ జనవరి 12, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో స్వామి వివేకనంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల



మాలలు వేసి నివాళులర్పించారు. తన ఆధ్యాత్మిక తత్వ బోధనలతో యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు స్వామి వివేకనంద అని యువజన సంఘాల జిల్లా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి శివరాం రెడ్డి, సయ్యద్ అజ్గర్ అలీ, మునిగళ్ళ కృష్ణ, ఉప్పల రాజు, గొరిగే వెంకటేష్ కడెం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ జనవరి 12 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణ కేంద్రంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు స్వామి వివేకానంద అని యువత ఆయనని ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పోత్నక్ క్రమం కుమార్, బర్రె జాంగిర్, తంగళ్ళపల్లి రవికుమార్, గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్థి తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన రెడ్ క్రాస్ చైర్మన్

*మోత్కూర్ జనవరి 12. ప్రభాత వార్త*

వార్త క్యాలెండర్ 2025 సంవత్సరం దినసరి కాలమానిని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహా రెడ్డి ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆవిష్కరించారు ప్రజలకు నిరంత



ర్తరం సమాచార అందిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వార్త చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి ఉపాధ్యాయుల సంఘం నాయకుడు జంపాల రాజు కారు పోతుల శీను బంధారపు శేఖరు బయని గిరి తాటికొండ జలంధర్ నిలిగొండ కృష్ణ పాండు బయనిగిరి యాకయ్య చంద్రయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

*తుంగతుర్తి. జనవరి12. ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనగిరిలోనిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని నిరసిస్తూ నేడు భువనగిరి కేంద్రంలో జరిగే మహాధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడంహేమమైన చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదని పోలీసుల రాజ్యమని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడంసరైనది కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల అండతోప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుగుండ గాని రాములు గౌడ్. బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు గునుగంటి సంతోష్. మేకల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

...పోటీలలో విజేతగా గంట భార్గవి

...బహుమతులను అందజేసిన డా.కోడి శ్రీనివాసులు

**చండూరు,జనవరి12,ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని,క్రీడలవల్ల వారిలో స్నేహభావం పెరుగుతుందని ట్రస్మాజిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ హైస్కూల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్) ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కులమత బేధాలు లేకుండా విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని, ఇలాంటి క్రీడా పోటీల్లో తరచూ పాల్గొనాలని అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి కృషి చేస్తుందని కొనియాడారు.డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారని అన్నారు. పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో డివైఎఫ్ఐ నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, విద్యార్థులు మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.ఈ ముగ్గుల పోటీల్లో గంట భార్గవి



విజేతగా నిలవగా,కోడి శ్రీనివాసులు బహుమతిని అందజేసి అభి నందించారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహు మతులను ప్రధానం చేశారు.కార్యక్రమ నిర్వహణకు అనుమతినిచ్చిన గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును,డైరెక్టర్ సరికొండ వెంకన్నను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు పగిళ్ల మధు,పగిళ్ల పరమేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న,కట్ట లింగస్వామి,మండల నాయకులు పగిళ్ల సాయితేజ,గాంధీజీ హైస్కూల్ ప్రిన్సిపల్ సత్య నారాయణమూర్తి, పులిపాటి రాధిక,ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## వివేకానందుని బాటలో యువత నడవాలి

...సముద్రాల నగేష్



**చింతపల్లి,జనవరి12,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో 162వ స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత యువతో చైతన్యాన్ని రగిల్చి సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందుడని,ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ప్రతి రంగంలో ముందుండాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో మంచికన్నా చెడు ఎక్కువగా ప్రభావం చూపుతుందని,యువత మంచి మార్గంలో పయనించి తల్లిదండ్రులకు,సమాజానికి పేరు తీసుకు రావా లన్నారు.ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ, వెంకటరమణ, కుంభం శ్రీనివాస్‌రెడ్డి,ఎండి.జహంగీర్,గజ్జ అభినవ్,మాసని సైదులు, కుందేల చెన్నయ్య,వనం మధు,కొణిదల శీను,ఎర్ర వెంకటయ్య,భిక్షం,పాలకూర రాజు,మల్లేష్, భాస్కర్,గడ్డి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,మంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

...చేనేత కార్మికులు



**మునుగోడు,జనవరి12,ప్రభాతవార్త:** ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతికోసం తీసుకొచ్చి పథకాలు చేనేత కార్మికులకు లబ్ధి చేకూరు తుందని చేనేత కార్మిక సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు చెరుకు సైదులు అన్నారు.నేతన్న పొదుపు,నేతన్న భరోసా,నేతన్న భద్రత పేరుతో పథకాలు తీసుకొచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు మండల కేంద్రంలో చేనేత కార్మికులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల అభ్యున్నతికోసం చేనేత అభయహస్తం కింద చేనేత కార్మికులకు, జియో ట్యాగింగ్ కలిగిన కార్మికులకు,అనుబంధ కార్మికులకు 168 కోట్ల రూపాయలతో తీసుకువచ్చిన ఈ పథకాలతో ఎంతో లబ్ధి చేకూరనుందని తెలిపారు.ఈ పథకాలు ఫిబ్రవరి నుండి ప్రారంభం అవుతాయని,ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం కార్యదర్శి సింగం శివయ్య,పట్టణ అధ్యక్షుడు చిలుకూరి మధు,కార్యదర్శి కర్నాటి రాజు.జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల అశోక్,మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,సింగం గిరి,ఆరేళ్ల సైదులు,కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్వాయి జితేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి,చెరకు జనార్ధన్,చెరుకు మల్లయ్య,యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చెరుపల్లి రాము,కొరటికల్ అధ్యక్షుడు చెరుపల్లి లక్ష్మయ్య,ఇతర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

**మర్రిగూడ,జనవరి12,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలం బోజ్యాతండలో బెల్టుషాపుపై పోలీసులు ఆదివారం దాడి నిర్వహించి అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సభావత్ సునీల్ ఇంట్లో నిల్వ చేసిన 90లీటర్ల మద్యాన్ని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా బెల్టు షాపులు నిర్వహించినట్లయితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

..ముచ్చపోతుల శ్రీనివాస్

....గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసన సరుకులు అందజేత

**మునుగోడు,జనవరి12,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ నిత్యావసర సరుకులను అందజేశారు.అనునిత్యం గ్రామ ప్రజల ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ శ్రమిస్తున్న కార్మికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీనివాస్ ఆదివారం నిత్యావసర సరుకులను స్థానిక నాయకులతో కలిసి అందించారు. మానవత్వంతో పలు సేవా కార్య క్రమాలు చేస్తూ, నిరుపేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న మానవతా వాది శ్రీనివాస్‌ను కొనియాడుతూ ప్రత్యేక దన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎడవెల్లి సురేష్ కుమార్,బిజెపి జిల్లా నాయకులు నీరుడు రాజారాం,సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, పట్టణశాఖ కార్యదర్శిధ యసరాని శ్రీను,మండల కాంగ్రెస్ నాయ కులు రేవెల్లి మల్లేష్,గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాకిటి అంజమ్మ మృతి బాధాకరం

...కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,జనవరి12,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి అంజమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం గొల్లపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంజమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట నక్కమోని శ్రీనుయాదవ్, చాట జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి శ్రీమద్ భగవద్గీత పంపిణి

..విశ్వహిందూ పరిషత్



**చండూరు,జనవరి12,ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ చండూరు ప్రఖండవారి ఆధ్వర్యంలో ఇంటింటికి భగవద్గీత కార్యక్రమంలో భాగంగా చండూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద తెలుకుంట్ల శత్రయ్య, దావేపల్లి సంపత్,కోమటి వీరేశం,సంగు జానయ్య,కొంపల్లి అచ్చయ్య గౌడ్,రుద్ర నాగరాజు దాతల ఆర్థిక సహకారంతో ఆదివారం భగద్గీత పుస్తకాలు ఉచితంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో కందాల శ్రీనివాసాచార్యులు, జిల్లా ప్రఖండ కార్యదర్శి కోటగిరి సంతోష్,జిల్లా సంఘటన మంత్రి మేరుగు వంశి,సామ రఘుమారెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి,కోడి శ్రీనివాసులు,నటువ కృష్ణారావు,తాడిశెట్టి యాదయ్య,బుర్రి లింగారెడ్డి,గంజి భిక్షం,భూతరాజు శివ,తదితరులుపాల్గొన్నారు.

## ది రెడీమేడ్ చండూరు అసోసియేషన్ అధ్యక్షులుగా మస్న మల్లిఖార్జున్

**చండూరు,జనవరి12,ప్రభాతవార్త:**

చండూరు పట్టణంలో గల రెడీమేడ్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం నిర్వ హించారు. ఎన్నికల్లో భాగంగా చండూరు పట్టణ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులుగా మస్న మల్లిఖార్జున్ ఎన్నికయ్యారు. ఉపాధ్య క్షుడిగా బొల్ల నరసింహ,కోశాధికారిగా రాపోలు జగదీశ్వర్, కార్యదర్శి



గంట నాగరాజు,సహ కార్యదర్శిగా తీరందాసు ఆనంద్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రెడీమేడ్ షాప్ యజమానులు కర్నాటి శ్రీనివాసులు,వున్న సైదులు,కర్నాటి సతీష్,చిలుకూరి భాస్కర్, గంజి వేణు,సంగేపు శ్రీనివాసులు,రెడీమేడ్ షాప్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం...స్వామి వివేకానందుడు





**చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** యువతకు ఆదర్శం.. స్వామి వివేకానందుడని వక్తలు పేర్కొన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతిని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షులు మైల్ల పరమేష్, రాచకొండ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివేకా నంద చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతీయ ధర్మాన్ని, కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తంగా చేసిన ఘనత వివేకానందునికే దక్కుతుందన్నారు. వివేకానందుడు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గరిషె నరేష్, సీనియర్ నాయకులు పాపని వాసుదేవ్, వెల్లంకి లక్ష్మణాచారి, గరిషె శ్రీను, సింద లింగస్వామి, నీల నరసింహ, నల్లగంటి సైదులు, బాలగోని నాగార్జున, గంజి నరసింహ, గరిషె అరవింద్, బొడిగె మహేష్, జోగు రమేష్, పగిళ్ల రాకేష్, దోర్నాల వినోద్, ఆకుల మహేష్, అచ్చిన నరేష్, బండ చందు, ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**వెలిమినేడులో** ...స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని వివేకానంద విగ్రహానికి ఆర్ఎస్ఎస్ పోచంపల్లి ఖండ కార్యవాహ, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అంశల శ్రవణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఔనత్యాన్ని, సాంస్క ృతిక సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు వెల్ది రాఘవరెడ్డి, సామ మహేందర్ రెడ్డి, సుర్కంటి మధుసూధన్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, బొడ్డుపల్లి శ్రీకాంత్, సుర్కంటి కృష్ణారెడ్డి, ముత్యమాచారి, గోశిక నరేష్, శివ, బొడ్డేపల్లి కిరణ్ కుమార్, పల్లె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అలిశెట్టి అవార్డుకు వన్నెతెస్తున్న కవి బెల్లి యాదయ్య

"ప్రెస్ అకాడమీ పూర్వ అధ్యక్షులు అల్లం నారాయణ

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12** ప్రగతిశీల కవితా ప్రస్థానంలో అవిరళ కృషి సల్పుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య అలిశెట్టి ప్రభాకర్ పురస్కారానికి వన్నెతెచ్చే వ్యక్తి అని ప్రెస్ అకాడమీ పూర్వ అధ్యక్షులు అల్లం నారాయణ.ఈ రోజు తెలంగాణ రచయితల వేది కకరీంనగర్ పట్టణం ఫిలింభవన్ లో నిర్వహించిన అలిశెట్టి స్మారక రాష్ట్రస్థాయి పురస్కార సభలో ముఖ్య అతిథిగా అల్లం నారాయణ పాల్గొని ప్రసంగించారు. జీవితాన్ని ప్రజాకవిత్వ సృజనకు అంకితం చేసిన స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ తెలుగునాట శ్రీశ్రీ అంతటి కవి అని, అలిశెట్టి అవార్డును మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమ కవిత్వం రాస్తున్న డా.బెల్లి యాదయ్యకు అందించడం ఎంతో సముచితమని, అలిశెట్టి కవిత్వం ప్రాసంగికతను కోల్పోలేదని, ఆయన బాటలో కవులు ముందుకు సాగాల్సి వుందని, కరీంనగర్ నల్లగొండ రెండూ ఒకే రూపురేఖలు కలిగిన ఉద్యమనేలలని అందుకే డా. బెల్లి యాదయ్య అలిశెట్టిని పోలిన కవిత్వం రాస్తున్నాడని అల్లం నారాయణ అన్నారు. కార్యక్రమంలో పురస్కార ప్రదాత మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణరావు, అలిశెట్టి పురస్కార కమిటీ సభ్యులు గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, అన్నవరం



దేవేందర్, బూర్ల వేంకటేశ్వర్లు, సి.వి.కుమార్, కందుకూరి అంజయ్య, ప్రజాగాయకులు చింతల యాదగిరి, పాటల వెంకన్న, విప్లవ్ కుమార్, విజయ్,జర్నలిస్టులు క్రాంతి, కంభాలపల్లి కృష్ణ, ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ ప్రముఖులు, కవులు కళాకారులు ,బంధుమిత్రులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర అల్లం నారాయణ అతిథుల సమక్షంలో డా.బెల్లి యాదయ్యకు పురస్కార ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.

## అక్రమ అరెస్టుల తో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్పల్లి జనవరి12 ప్రభాతవార్త** నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు పై నిన్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన గుండాలు చేసిన దాడికి నిరసనగా ఈ రోజు పార్టీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమానికి వెళుతుంటే మార్గ మధ్యలో భువనగిరి సమీపం లోని టీచర్స్ కాలని దగ్గర పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వివిధ రూపాల్లో పార్టీ నాయకత్వం ఆదేశము అనుగుణంగా నియోజక వర్గాల్లో నిరసన తెలుపుతుండగా ఈ కాంగ్రెస్ పార్టీ గుండాలు హామీలు అమలు చేయడం చేత కాక ప్రతిపక్ష నేతలపైన పోలీసు వ్యవస్థను వాడుకుని అక్రమ అరెస్టుల పర్వాం కొనసాగిస్తుంది కొందరు పోలీసులు మా నేతలపైన అత్యు త్సాహం చూపిస్తూ వేధిస్తున్నారు పదేళ్ల మా ప్రభుత్వం లో పోలీసులు ఎలా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేశామో గుర్తుంచు కోవాలి పద్ధతి మార్చుకోక పోతే మళ్ళీ వచ్చేది మా ప్రభుత్వమే అప్పుడు మీ సంగతి ఏంటో గుర్తుంచుకోవాలి ప్రభుత్వ అధికారులు ఎవరైనా నిబంధనలు పాటించాలని అలా కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు లొత్తులుగా పనిచేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది ఈ చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజా క్షేత్రంలో బట్టలూడదీసి పరిగెత్తిసం కబర్దార్ కాంగ్రెస్ గుండల్లార అని అన్నారు ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు

## జాతీయ రహదారిని పరిశీలించిన : ఐజి సత్యనారాయణ.

**చిట్యాల, జనవరి 12,ప్రభాతవార్త** చిట్యాల పట్టణ కేంద్రంలో 65 వ నెంబరు జాతీయ రహదారిపై సంక్రాంతి రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ ..ఐ జి సత్యనారాయణ ఆదివారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ దృష్ట్యా జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఆదేశం ప్రకారం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. హైదరాబాద్ నుంచి ఆంధ్ర వైపు సాధారణ సమయంలో 10వేల వాహనాలు వెళ్తే నిన్న మొన్న రోజు లక్ష వాహనాలు వెళ్తున్నాయన్నారు. సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, నల్లగొండ ఎస్పీ చరత్ చంద్ర పవర్, రాచకొండ పరిధిలోని యాదాద్రి డిసిపి మల్లారెడ్డి పర్యవేక్షణలో 550 మంది కానిస్టేబుల్స్ 30 మంది ఎస్ఐలు 15 మంది సీఐలు ఇద్దరు డిఎస్పీలతో 24 గంటల షిఫ్ట్ వైస్ గా ట్రాఫిక్ క్రమాబద్ధీకరణ చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం ఆంధ్ర నుంచి హైదరాబాద్ కి ఇదే విధంగా ట్రాఫిక్ రద్దీ ఉంటుందని అప్పటి వరకు పోలీస్ శాఖ తరుపున బందోబస్తు ఉంటదన్నారు. ఇప్పటి వరకు ఎక్కడ ట్రాఫిక్ జామ్ ఐన దాఖలాలు లేవని ఇక ముందు కూడా ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి , సిఐ నాగరాజు, చిట్యాల ఎస్సై ధర్మ పాల్గొన్నారు.








## మంత్రి వెంకట్ రెడ్డికి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సంక్రాంతి శుభాకాంక్షలు

తెలిపిన దైద రవీందర్



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12** నల్లగొండలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొళ్ళ వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా విలీదీది చైర్మన్ మరియు ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి నరేందర్,స్వామి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గాజుల సుకన్య

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 12*



తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా నల్లగొండ పట్టణానికి విచ్చేసిన రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మరియు నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. ఈ సందర్భంగా మంత్రివర్యులు వారిని అభినందించారు

## శ్రీరామలింగేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షుడిగా రామదాసు ఎన్నిక



**చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భజన మండలి సభ్యుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గోపగోని రామదాసు గౌడ్, ఉపాధ్యక్షుడిగా జెట్ట మల్లేశం, ప్రధానకార్యదర్శిగా కంకల వీరస్వామి, కోశాధికారి అనంతుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా గోపగోని భాషయ్య, కార్యవర్గ సభ్యులుగా పొగాకు భద్రయ్య, పైళ్ల బుచ్చిరెడ్డి, అచ్చిన యాదయ్య, మైల్ల మల్లేశం, గోపగోని అశోక్, మిద్దెల రామలింగయ్యతో పాటు మరో పన్నెండు మంది ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రామదాసు మాట్లాడుతూ దేవాలయంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తమ సేవలను మరింత ఉత్సాహం నిర్వహిస్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మన గుండ్రాంపల్లి కాలమానిని ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గరిషె శేఖర్ (చిట్టిబాబు) ఆధ్వర్యంలో మన గుండ్రాంపల్లి పేరుతో రూపొందించిన ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆగ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రేత్రా యుగంలో శ్రీరాముడు నడయాడిన ఊరు, సాయుధ పోరాటం చారిత్రక నేపథ్యం కలిగిన చిత్రాలతో మన గుండ్రాంపల్లి పేరిట క్యాలెండర్ ను రూపొం దించడం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం గ్రామ ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషాలు, సిరిసంపదలతో ఆయురా రోగ్యాలు కలగాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, రత్నం పుష్ప నర్సింహా, మాజీ ఎంపీటీసీ కొయగూర నర్సింహా, బండ కిష్టయ్య, బండ గిరిజ అంజయ్య, దుబ్బ పద్మ కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ నార్సింగ్ వెంకటేశం, దేవస్థాన కమిటీ చైర్మన్ బండ లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బొడిగె లక్ష్మయ్య



గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్, ఓబీసీ మోర్చా నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్, కాంగ్రెస్ నాయకులు చెరుకు స్వామి, రైబస మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, చెరుకు రామలింగం, బొడిగె యాదయ్య, బొడిగె రవీందర్, అన్నెబోయిన రమేష్, బుస్సు నర్సింహా, బత్తుల వెంకటేష్, గరిషె శ్రీను, గోపగోని రామదాసు, జవాజి రమేష్, కాసు గణేష్, రాచకొండ సత్తయ్య, మిద్దెల మధు, సగ్గాల గణేష్, దొంతరబోయిన శేఖర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## స్వాన్ ద్వితీయ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ

*నార్కట్పల్లి జనవరి 12 ప్రభాత వార్త*



గుమ్మి రాంరెడ్డి ముఖ్యఅతిథి గా హాజరై స్వాన్ సహకారంతో నార్కెట్పల్లి జడ్పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ఉన్నత చదువులకు మరియు స్కూలు అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందచేస్తానని తెలియజేశారు వందే మాతరం రవీంద్ర గారి మాటలలో ప్రభుత్వ బడులు కన్నతల్లి లాంటివని వాటిని కాపాడుకోవాలని వందేమాతరం ఫౌండేషన్ శత శాతం ప్రోగ్రాం ద్వారా లక్ష రూపాయలతో నార్కెట్పల్లి హై స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే ట్యూషన్ ఏర్పాటు చేశామని ఇకముందు కూడా మా సంస్థ అన్ని కార్యక్రమాలలో స్వాన్ సహకారంతో నార్కట్పల్లి హైస్కూల్ ని భాగస్వామ్యం చేస్తానని నార్కట్పల్లి ప్రాంత పారిశ్రామిక సంస్థలు నార్కెట్పల్లి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ నార్కెట్పల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు దాదాపు 20 బ్యాచ్ల విద్యార్థులు కలిసి ఒక స్వాన్ అనే సంస్థ ఏర్పాటు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవడం , వారు చదువుకున్న జెడ్ పి హెచ్ ఎస్ నార్కట్పల్లి పాఠశాలకి తోడ్పడుతూ, పాఠశాలలో చదువుకున్న పిల్లల చదువులకు ప్రతిభ పురస్కారాలు ఇచ్చి ప్రోత్సహించడం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రభుత్వ పాఠశాలలకు బడ్జెట్లో నిధులు పెంచేలా మనమందరం కృషి చేయాలని విద్యతోనే అన్ని సాధ్యమవుతావని తెలియజేశారు నార్కట్పల్లిలో బొబ్బిలి వనజ గార్డెన్లో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాణ ఎన్జీవో నవీన్ కుమార్ స్వాన్ ప్రెసిడెంట్ మామిళ్ళ సత్తిరెడ్డి యూత్ ఫర్ సేవ ఎన్జీవో స్వామి నాయక్, స్వాన్ కోఆర్డినేటర్ దామెర ఉదయ్ కుమార్, స్వాన్ జనరల్ సెక్రటరీ మెరుగు శ్రవణ్, కన్నెబోయిన నరసింహా, దామెర నవీన్ కుమార్, సుధాకర్ రెడ్డి గూడూరు అంజిరెడ్డి , వివిధ ఎన్జీవోల ప్రతినిధులు నార్కట్పల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు

## విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన 13మంది గౌడ విద్యార్థులు గుంటూరు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య ఐఎఎస్ అకాడమీ భవనంలో నిర్వహించిన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19వ ఉపకార వేతన పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రం, నగదును అందజేశారు. ఈసందర్భంగా ఆయన ఉపకార వేతనం అందుకున్న మారగోని ఉమామహేశ్వరి, బొడిగె స్ఫూర్తి, గోపగోని రమ్య, బత్తుల శ్రీచరణ్య తేజ, బొమ్మగాని కావ్య, గడ్డం సౌమ్య, గడ్డం లాస్య, కావలి పూజ, మారగోని అభినయ్, నమ్ముల సంతోష్, గోపగోని యశ్వంత్, బత్తుల శివశంకర్, అంతటి రవితేజలను



అభినందించారు. చదువుల్లో రాణించాలని, సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో పదవ తరగతి నుండి పిహెచ్డీ వరకు ఉత్తమ ప్రతిభ కనర్చిన పేద, మధ్యతరగతి గౌడ విద్యార్థులకు కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ గుంటూరు ఆధ్వర్యంలో 19ఏళ్లుగా ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్, సభ్యులు బత్తుల నర్సింహా గౌడ్, మారగోని అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

*కట్టంగూర్, జనవరి 12, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన గొప్ప చైతన్య మూర్తి స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ లేచి మేల్కొని లక్ష్యాన్ని చేరే వరకు ఆగకండి, దేనిలో అయినా గెలిచినప్పుడు పొంగిపోవడం, ఓడిపోయినప్పుడు కుంగిపోవడం చెయ్యకూడదు గెలుపనేది అంతం కాదు, ఓటమనేదో చివరి మెట్టు కాదు అని ధైర్యాన్ని నింపిన నిత్య చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజు, పెద్ది సతీష్, పర్నె సంతోష్ రెడ్డి, సుంకరబోయిన మహేష్, రూపాని శ్రీశైలం, ఉదయ్, ఎరుకల వాసు, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త** జనవరి 12: మండల పరిధిలోని లోని తిమ్మాయి పాలెం గ్రామంలో పెద్దల సహకారంతో ఎంప్లాయిస్ యూత్ వారు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ ప్రారంభించారు ఈసంధ ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయనిన్నారు. అదేవిధంగా పోటీలను సధ్వినియోగం క్రీడా కారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శౌరి నాయక్, లాలు నాయక్, పాండు నాయక్, మునినాయక్, బుజ్జి నాయక్,బిచ్యాలు నాయక్, సీతారాం నాయక్, బాలకృష్ణ, తులసీరాం, అర్జున్, నాగ, వస్సి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అరెస్టు అక్రమం

*చిట్యాల, జనవరి 12, ప్రభాతవార్త*



భువనగిరి నిరసన కార్యక్రమానికి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను అరెస్టు చేయడం అక్రమమని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయ కుడు జిట్ట శేఖర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల హింసాత్మక చర్యలను, ప్రజా వ్యతిరేక విధానాలనలపై పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం అక్రమమని విమర్శించారు. భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేయటం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

*చిట్యాల, జనవరి 12, ప్రభతవార్త*



స్వామి వివేకానంద162 జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశల చాటిన చైతన్య మూర్తి అని కొనియాడారు. బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కిసాన్ జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం యాదవ్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, బానుక ఉదయ్, సుఖేందర్ రెడ్డి, పురం ప్రశాంత్, దామరోజు నాగరాజు, పాలకూరి వెంకన్న తదితరులు ఉన్నారు.

## ముగిసిన హ్యాండ్ బాల్ శిక్షణ

*కట్టంగూర్, జనవరి 12, ప్రభాతవార్త*



ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్లో గత పది రోజుల నుండి కొనసాగుతున్న నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరం నకు ఆదివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, చెరువు అన్నారం మాజీ ఎంపీటీసీ ఎడ్ల పద్మ రాములు, రవి గార్లు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు కూడా ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని క్రీడాకోటాను సద్వినియోగపరుచుకుంటూ ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, ఉపాధ్యాయులు చిట్టబోయిన లింగయ్య, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పెరుమల్ల వెంకన్న, మాదరి మధు, సుధాకర్, రాజు, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగాస్వామి వివేకానంద జయంతి

నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు జింకల భాస్కర్ దేవి రెడ్డి నాగిరెడ్డి యాదవ్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూస్వామి వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, ఆయన స్ఫూర్తిని అందరూ పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి బట్టు మధు కొదమగుండ్ల నగేష్ అరిబండి సురేష్ నాగిరెడ్డివెంకట్ రెడ్డి సోమేష్ కొప్పు రామకృష్ణ బాల వెంకటేశ్వర్లు తాళ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపు కోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట )



వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు. సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని కోరారు.

# శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా పుష్పాభిషేకం

మేళ్లచెరువు జనవరి 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి, అమ్మవార్లకు పుష్పాలతో, పుష్పమాలలతో అలంకరణ, పుష్పాభిషేకములు, 28వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, అభిషేకములు, సప్తహారతులు, పల్లకీసేవలు, గుడిసేవలు, వేదమంత్ర పఠనములు, విశేష అర్చనలు, పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురంలో వేంచేసియున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,తరుణ్‌దత్,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,కొంకపాక రాధాకృష్ణవ ర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్ చక్రవర్తులవెంకటాచార్యులు,తిరునగరు వెంకటకేశవాచార్యులు,శ్రీనివాసాచార్యులు,లక్ష్మినర్సింహాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,చీమలకొండ నాగవరప్రసాదశాస్త్రితోపాటు భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రాణదానంతో సమానం రక్తదానం

మోత్కూర్ జనవరి 12 ప్రభాతవార్త

నేటి యువత రక్తదానం చేసేందుకు ముందుండాలని రక్తదానం ప్రాణదానంతో సమానమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మోత్కూరులో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెఘా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, రక్తదానం లాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్గా



రక్తదాన శిబిరాలతో పాటు అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మూడు పర్యాయాలు గవర్నర్ అవార్డులు అందుకొని రాష్ట్రంలోనే ముందు నిలవడం అభినందనీయమన్నారు.విశ్రాంత అదనపు కలెక్టర్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ మహేందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ నేటి యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలని యువత రక్తదానంలో ముందుండాలని పిలుపునిచ్చారు.రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో రాష్ట్రంలోనే ముందు ఉందని తెలిపారు .వృద్ధులకు సేవలు



అందించడంలో జిల్లాలో ఇప్పటికే 112 గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించే వేలాది మందికి ఉచితంగా వైద్య సేవలు, మందులు అందజేసినట్లు పేర్కొన్నారు.ఘనంగా పుట్టినరోజు వేడుకలురెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ రెడ్ క్రాస్ ప్రతినిధులు స్థానిక నాయకులంతా కలిసి కేకు కోసి పంపిణీ చేశారు దృశ్యాలువలతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు రక్తదాన శిబిరంలో 75 మంది దాతలు రక్తదానం చేశారు. స్థానికుడైన ప్రముఖ సినీ గీత రచయిత అభినయ శ్రీనివాస్ లక్ష్మీనరసింహారెడ్డి మీద రాసిన పాటను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, పురపాలిక అధ్యక్షురాలు గుర్రం కవిత, పుర ఉపాధ్యక్షుడు బి వెంకటయ్య, పుర కమిషనర్ సి శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్. విమల,వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పి శ్రీనివాసరెడ్డి కె ప్రభాకర్ రెడ్డి,ఎస్ కె హమీద్ పాషా, వీరారెడ్డి, ఎస్. ఎన్. చారి, రెడ్ క్రాస్ మోత్కూరు మండలం అధ్యక్షుడు ఓ సత్యనాద్, ప్రతినిధులు అహమద్,సి అనిల్, ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి రామచంద్ర గౌడ్, పలు పార్టీల నాయకులు, పుర కౌన్సిలర్లు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. వాకర్ మోత్కూర్ వాకర్ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జంపాల రాజు పైళ్లసోమిరెడ్డి రాజు దబ్బటి రమేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# క్యాలెండర్లతో ఎమ్మెల్యేకి తులాభారం

మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవాం



నూతన సంవత్సర క్యాలెండర్లతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కి తులాభారం జరిపి తమ అత్మీయతను చాటుకున్నారు.పులిమేడు అశ్రమ అయ్యప్ప స్వాములు, రెడ్డికాలనీ కౌన్సిలర్ దేశిది శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో 25ఏళ్లుగా మాలదారణ చేస్తున్న స్వాములుఅదివారం శబరియాత్రకు బయలుదేరగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఇరుముడి కార్యక్రమానికి హాజరుకాగా, మాలధారణ చేసిన స్వాములు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి తులాభారం వేశారు. స్వాముల శబరియాత్ర విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సి రెడ్డి, నాయకులుచిలుకూరి బాలు, సక్రీనాయక్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

## చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రముఖ రైస్‌మిల్లర్, చిల్లాపురం రామాలయ కమిటీ చైర్మన్, మండలకాంగ్రెస్ నాయకులు సాతునూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం చిల్లాపురంలో సంక్రాంతి పండుగనుపురస్కరించుకొని క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్లు అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధక్రీడాకారులకు అండగా ఉంటానని, యువత జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరుతేవాలన్నారు. అనంతరం గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తె.లిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లికంటి అనూషరేణుబాబు,



కంచనపల్లిరమణశ్రీనివాస్, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు జాజుల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లికంటి అంజయ్య, బొద్దుపల్లి లక్ష్మినా రాయణ,రాయవరపు రాంబాబు, మోత్కూరి సైదాచారి, అనుముల సతీష్, గ్రామస్తులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

### .బీజేపీ అధ్యక్షుడు గడ్డం జాన్ రెడ్డి

మాడుగులపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త.

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, మండల కేంద్రం లో,స్వామి వివేకానంద 162 వ, జయంతిని పురస్కరించుకొని , మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆద్వర్యంలో వివేకానందస్వామి జయంతి వేడుకను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నర్సింహా, మండల నాయకులు బాల్నే కృష్ణారెడ్డి



రాచకొండ దశరథ యాదవ్ నల్లబోతు సైదులు యాదవ్, దారమళ్ల నాగరాజు బూత్ అధ్యక్షులు చిమట మహేష్ యాదవ్, ఎర్రమాద సాయి రెడ్డి గురుస్వామి, గంగరాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి న్యాయం జరగాలి

### సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్

మాడుగులపల్లి, జనవరి 12 (ప్రభాత వార్త.

ప్రమాదంలో చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి రొండి శ్రీనివాస్. మాడుగులపల్లి మండలంలోని ఆగామొత్కూరు గ్రామం లో గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నటువంటి గంజి పాపయ్య విధి నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ తీసుకుపోయి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టరు పల్టీ కొట్టడం వలన మరణించడం జరిగినది దీనికి పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ బాధ్యత వహిస్తూ వారి కుటుంబాన్ని



ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కొలగొట్ల రాజశేఖర్,గంజి శ్రీను, నరసయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాశకు వెళ్లి సైబర్ మోసాలకు గురికావొద్దు

### ఎస్సై మహేందర్ నాథ్..

నూతనకల్ జనవరి 12 (ప్రభాత వార్త .



... సంక్రాంతి బంపర్ ఆఫర్ అని గుర్తు తెలియని వ్యక్తుల మాయలో పడొద్దని స్థానిక ఎస్సై మహేందర్ నాథ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఉచిత రీఛార్జ్ అని వచ్చే మెసేజ్ లు నమ్మవద్దని పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ అని ఊరించే ప్రకటనలు ఆశపడి ఏ ఒక్క లింకు క్లిక్ చేయవద్దని లింక్ మరో 10 మందికి షేర్ చేస్తే రీఛార్జ్ వస్తుందని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినట్లయితే ఆ లింకులను ఓపెన్ చేయవద్దని అత్యాశకు వెళ్లి సైబర్ మోసాలకు గురి కావద్దని మండల ప్రజలకు సూచించారు ఎవరైనా అనుమానితులుగా ఉన్నట్లయితే వారిని స్థానిక పోలీసులకు లేదా 100కు ఫోన్ చేయాలని మండల ప్రజలకు సూచించారు సంక్రాంతి పండుగ పూట ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని తెలిపారు

## తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను జయప్రదం చేయాలి

తుంగతుర్తి.జనవరి.12. (ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఆద్వర్యంలో ఈనెల 19న చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారు డు ఉప్పుల మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న తుంగతుర్తి మండలం కొత్తగూడెం లోని దళిత బహుజన విప్లవనాయకుడు మారోజు వీరన్న స్మారక స్థూపం నుండి హైదరాబాదు వరకు చేపట్టేపాదయాత్రనుతెలంగాణ ఉద్యమకారులు. ప్రజా స్వామ్య వాదు లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# టిడిపి సభ్యత్వ నమోదు

మోతె,జనవరి12,(ప్రభాతవార్త:

మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిఇ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు,కోదాడ నియోజకవర్గ సభ్యత్వ నమోదు హడక్ కమిటీ సభ్యులు ముత్తినేని సైదేశ్వర్‌రావు,రాష్ట్ర వాణిజ్య సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి కోడె వాసు,నియోజకవర్గ సభ్యత్వ నమోదు హడక్ కమిటీ సభ్యులు బయ్య నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పార్టీ కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. రూ.100తో టిడిపిఇ పార్టీ సభ్యత్వం చేసుకున్నవారికి 5లక్షల ప్రమాదబీమాను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, పరశురాములు, కాంత్రయ్య కర్త లు,తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త



సంక్రాంతిని పురస్కరించుకొని పట్టణంలోని రాఘవేంద్రకాలనీలో నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్‌అధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్ ముగిసింది. ఆదివారం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలైన పి.కాశీయాదవ్, బి.పుల్లయ్య, సైదులుయాదవ్, శ్రీకాంత్‌లకు క్లబ్ సభ్యులు గాదె అనిమిరెడ్డి, భద్రునాయక్‌లు షీల్డ్‌లు బహుకరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు మద్దినేని వెంకట్ మాట్లాడుతూ శారీరక మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పగిళ్ల సైదులు, రంగారెడ్డి, దారం నాగరాజు,బొద్దు బంగారుయాదవ్, లింగారెడ్డి, విజయ్, ఎస్.వెంకన్న, పిడి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంతయ్య జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త



మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులోమాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాలమహానాడు జాతీయఅధ్యక్షులు తాళ్లపల్లి రవితో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కాంతయ్యను భారీ గజమాలతో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్, జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర కార్యదర్శి బైరం నర్సయ్య, చింతపల్లి లింగమయ్య, భూతం అర్జున్, పెరుమాళ్ల ధనమ్మ, వనపట్ల శోభ, ఎలిజాల ఏడుకొండలు,చిత్రం ఉమా, వీరయ్య, సామ కరుణాకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని అక్రమ సంపాదన తో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయండి,

రాజపేట, జనవరి 12, (ప్రభాతవార్త,



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య పై ఆలేరు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, మాటలు యుద్ధం చేస్తు .ఆలేరు నియోజకవర్గ ప్రజల, ఓటరుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెంట రమేష్ అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో ని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు ఓటర్ల మైన తాము ఇలాంటి అక్రమార్కులకు ఓట్లు వేసి ఎమ్మెల్యేలు గా ఆశీర్వాదించినమా అని ఆవేదన చెందుతున్నారని అన్నారు.ఇకనైన ఒకరి పై ఒకరు ఆరోపణలు,మాటల యుద్ధాలు మానుకొని అక్రమంగా సంపాదించిన సంపదతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి,సాగు నీటి పారుదలకు ఉపయోగించి, యొక్క చిత్త శుద్ధి నిరూపించుకోవాలని వారిని కోరారు.

# రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమ స్థానం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

*నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త*



హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతామని రాష్ట్ర నేటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, ఆయన నేరేడుచర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు, మండలంలోని కల్లూరు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను వీక్షించి అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమము సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, ? నేరేడుచర్ల లోని మసీదులో ముస్లిం మైనార్టీలతో మాట్లాడారు, కల్లూరు గ్రామంలో మంత్రి ఉత్తమ్ ను గ్రామ శివారు నుండి యువకులు మోటార్ సైకిల్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు నూకల సుగుణమ్మ, షేక్ బాషా, రణపంగానాగయ్య,అమరవరపులలిత, బైరెడ్డి జితేందర్ రెడ్డి, వేమూరి నాగవేణి, కొదమగుండ్ల సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ఐజెయు జనరల్ సెక్రెటరీ కొణిజేటి సత్యనారాయణ,, ,కటికం రమేష్,పాల్వాయి కృష్ణమూర్తి, చింతమల సైదులు, పాండు నాయక్, తహసిల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## వాసవి, వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ లో ఇటీవల కొత్తగా ఏర్పాటుచేసిన వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్ ల సంయు క్త ఆధ్వర్యంలో ఆదివారం సాయిబాబా మంది రం ప్రాంగణంలో పట్టణ మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రారంభించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వంగవీటి లోకేష్ రావు, ఆర్ సి పైడిమర్రి సతీష్, ఐపీసీ ఊరే వెంకయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కరాలపాటి పాపారావు, సెక్రటరీ వీరవెల్లి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఉప్పల వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఝాన్సీ రాణి,సెక్రటరీ తిపిరి శెట్టి ప్రవళిక కొండ లీల, జోన్ చైర్మన్ ఉప్పల రామ్ నరేష్, పలువురు పాల్గొన్నారు.

## బాధితులకు చెక్కుల పంపిణీ

*గరిడేపల్లి, జనవరి 12, ప్రభాతవార్త*



అనారోగ్య బారిన పడిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామంలో ముగ్గురు బాధిత కుటుంబాలకు లక్ష పై రెండువేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు కాగా సంబంధిత చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోళ్ల రామలక్ష్మమ్మ కు 52,000 బొంత బిక్షమారెడ్డికి 30,000 ఆవిరబోయిన సైదులుకు 52,000 ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరయ్యాయని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, మాజీ సర్పంచ్ విజయ సీతారామ రెడ్డి, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బొల్ల గాని సైదులు, మన్మధ రెడ్డి, నవీన్, నాగేష్, వార్డు సభ్యులు ప్రేమ్ కుమార్, నరసింహారావు, రవీందర్ రెడ్డి, జాన్, వెంకన్న, వెంకటేశ్వర్లు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ కమిటీ ఎన్నిక

*గరిడేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. దేవాలయ కమిటీ 16వ అధ్యక్షులుగా జుట్టుకొండ చంద్రయ్య ఎన్నికయ్యారు. పూర్తిస్థాయి కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా తుడుపునూరి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులుగా పాలేల్లి సూరయ్య, కార్యదర్శిగా కీత శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మేళ్లచెరువు రామ్మూర్తి, ముఖ్య సలహాదారులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ కార్య నిర్వహణ సభ్యులుగా స్థలదాత గీతా కోటయ్య, ఒరుగంటి వెంకటరమణ, రావుల రామయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, మైలారిశెట్టి భద్రయ్య, గుండు సైదయ్య, రేఖ సోమయ్య, రుద్ర వెంకటేశ్వర్లు, కొంగరి శ్రీనివాస్, బాల్దూరి అంజయ్య, చింతకాయల శ్రీనివాస్, ఉద్దోజు మణిశంకర్, ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జుట్టుకొండ చంద్రయ్య మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి, దేవాలయంలో జరిగే వివిధ కార్యక్రమాలకు తన వంతుగా శ్రద్ధ భక్తులతో కృషి చేస్తానని తెలిపారు. భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేవాలయ సభ్యులుగా ఉన్న చింతకాయల రామచంద్రయ్య, రమేష్ లు ఇటీవల చనిపోగా వారికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కీతా జ్యోతి రామారావు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 12, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్స వాల్లో భాగంగా ఆదివారం సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామావళి తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై ఎనిమిదవ పాశురం పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అం దచేసారు. పూజా కార్య క్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవ య్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక ్ష్మణ్ రావు, ఆలయ అర్చ కులు ముడుంబై హరీష్ కుమా రాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## వేణుగోపాల స్వామి కి రూ రెండు లక్షల 25 వేల సింహాసనం బహుకరణ


*హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త*



ధనుర్మాస ఉత్సవాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుపుకుం టున్న శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కొంకిమళ్ళ ప్రకాష్ సరోజినీ దంపతులు వేణుగోపాలస్వామి వారికి రెండు లక్షల 25 వేల రూపాయల విలువ గల సింహాసనాన్ని తయారు చేయించి దేవాలయ అర్చకులు, నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తాత కీర్తిశేషులు కొంకిమళ్ళ లక్ష్మీ నరసింహారావు రాజ్యలక్ష్మి ల జ్ఞాపకార్థం సింహాసనమును ప్రత్యేకంగా సొంత ఖర్చులతో తయారు చేయించి అందజేసి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆ సింహాసనానికి కొంకిమళ్ళ కుటుంబ సభ్యులంద రూ చేత పుణ్యాహవచనం జరి పించి స్వామి వారికి సింహాసనం బహుమతిగా స్వామి వారికి సమర్పించారు .ఈ కార్యక్రమం లో ఈవో కొండారెడ్డి అర్చకులు నరసింహ చార్యులు, మురళి చార్యులు, భాస్కరాచార్యులు, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా గొడ్డేటి పవన్ కుమార్

*నేరేడుచర్ల జనవరి 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి చేస్తానన్నారు తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ అధ్యక్షుడు ప్రార్థన పైన విజయకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు,

## టీచర్స్ కాలనీలో ముగ్గుల పోటీ

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త*

: హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాల్ నీకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగవల్లులను సర్వ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరూ పోటీలు పడి ముగ్గులు వేశారు. పోటీల్లో ప్రథమ బహుమతి కొండపల్లి సంధ్య గెలుచుకుంది. విజేతలకు ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు . కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తాటి ప్రభాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ ఎన్ రాజు పలువురు కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# టిఆర్ఎస్ పార్టీ ఆఫీసును ధ్వంసం చేసిన కాంగ్రెస్ గుండాలను బేషరతుగా అరెస్టు చేయాలి

*రాజపేట జనవరి 12 (ప్రభాతవార్త)*

యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేశ అన్నారు. ఆదివారం రాజాపేట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యం లో మంచి పరిణామం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గూండా రాజ్యం ప్రతిపక్ష పార్టీల పైన ప్రశ్నిస్తే దాడులతో దబాయించి పాలన చెలాయిస్తున్నారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ తన గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మోసపూరితమైన పథకాలతో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని తన వైఫల్యాల మీద ప్రశ్నిస్తే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మీద పార్టీ కార్యకర్తల మీద నాయకుల పైన భౌతికంగా దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న రోజులలో తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. టిఆర్ఎస్ పార్టీ పరిపాలించిన 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో ప్రశాంతత కొనసాగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మారిందని, సంవత్సరం నుండి తెలంగాణలో అరాచక అక్రమాలకు



చిరునామాగా మారిందని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇలాంటి దాడులను ఎన్నో ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఉందని అనవసరంగా తమ జోలికి వస్తే కార్యాలయాల పైన దాడులు చేస్తే మేము ఊరుకోం ఖబర్దార్ అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తగిన విధంగా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మదర్ డైరీ డైరెక్టర్ మాజీ వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ గుంటి కృష్ణ, మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి గోపిరెడ్డి సింగిల్విండో వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెడద వీరేశం, ధర్మారెడ్డి సీనియర్ నాయకులు మహేందర్ అన్న యువసేన అధ్యక్షులు బిళ్ళకుదురు రాజు సత్తిరెడ్డి సత్తయ్య ఉపేందర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేణిగుంట గొలన రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త)*



ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచులు నాంసాని సత్యానారాయణ, ఇమ్మడి మల్లప్ప, సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, మేకల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు ఉన్నారు

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శంకర్ నాయక్ నియామకం

*తుర్కపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త)*

తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ధర్మారం గ్రామానికి చెందిన ధనావత్ శంకర్ నాయక్ ని నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి లు మండల అధ్యక్షునిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ అయినాలా చైతన్య మహేంద్రరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి



శ్రీనివాస్ యాదవ్ ,ధనావత్ మోహన్ బాబు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు రాజారాం, సుదర్శన్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాల రఘు ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు అసద్ బేగ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచులు బానోతు బాబు నాయక్, ఎలగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోతు వినోద్ నాయక్, నాయకులు ధూప్ సింగ్ నాయక్, నరేందర్ నాయక్, జిట్ట కిషన్, చాడ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు

# రాజపేట మండల టిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

*రాజాపేట, జనవరి 12 (ప్రభాతవార్త)*

యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేసిన విషయానికి నిరసనగా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం భువనగిరికి బయలుదేరకుండా రాజపేట పోలీసులు



పలువురిని ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ సంధిల భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ సర్పంచి నాగర్తి గోపి, కర్రె కనకయ్య తదితరులున్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలి. ఎస్ఎఫ్ఐ

*ఆలేరు జనవరి 12 (ప్రభాత వార్త)*




గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు లు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్(శిసి), భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ( డి వై ఎఫ్ ఐ ) ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు వాలీబాల్ క్రీడోత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భువనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మాదాని నవీన్, వడ్డేమాన్ విప్లవ్, గాడి పల్లి ప్రశాంత్ ,మొరిగాడి మోర్య, మోరిగాడి పృధ్వి, బేతి నాగరాజు, రాకేష్ ,ఎండి అఖిల్, యాసారపు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా శంకర్‌నాయక్

*మోతె,జనవరి12,(ప్రభాతవార్త):*



మోతె బిజెపి మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని రావికుంటతండా గ్రామానికి చెందిన భూక్యా శంకర్‌నాయక్ నియమితులైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు,జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.మండల నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# నీలిమా దవాఖానాలో సరసమైన ధరలకే వైద్య సేవలు

**నీలిమా వైద్యశాల సీ ఈ ఒ నీలిమా చౌదరి**

*మోటకొండూర్12 (ప్రభాతవార్త)*



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే ఘట్కేసర్ నీలిమా హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు ,అన్ని రకాల జబ్బులకు వైద్య సేవలు అందించనున్నట్లు నీలిమా హాస్పిటల్ సి ఈ ఒ నీలిమా చౌదరి అన్నారు.ఆమె ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత తో కలిసి నీలిమా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మేగా క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సకాలంలో వైద్య సేవలు అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని,తమ వద్ద అన్ని రకాల హెల్త్ కార్డుల ద్వారా చికిత్సలు అందుతాయని, తమ వద్ద డిస్కౌంట్ కూపన్లు పొందితే శస్త్రచికిత్సలకు,టెస్టులకు సగం ధరలకే వైద్య సేవలు అందుతాయని ,గర్భిణీ స్త్రీలకు ఉచితంగా రేగ్యూలర్ చేకప్ లు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బాస్కరుని రఘునాధరాజు, సి పి ఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, వైద్య సిబ్బంది శివ,ప్రశాంత్, భరత్ రెడ్డి, నీలిమ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్ల వెంకటేష్ సంతాప సభలో పాల్గొన్న గొంగిడి మహేందర్‌రెడ్డి

*రాజపేట, జనవరి 12 (ప్రభాతవార్త)*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల అశోక్ సోదరుడు .నల్ల వెంకటేష్ దశదినకర్మ, సంతాప సభకు ఆదివారం మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. కుటుంబానికి భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉండాలని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాజపేట బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి కటకం స్వామి మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భోగరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు కటకం చిన్న వెంకటేశం గంజి పాండు కటకం శ్రీనివాస్ నల్ల నగేష్ నల్ల పాండు తండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని వాటిని యువత ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి సంఘ సేవ చేయాలన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని వారు గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాల ని తద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం వివేకానందుడి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం



చేశారు. మిమిక్రీ ఆర్టిస్ట్ నరేందర్ దేవరకొండ వివేకానంద మీద రచించి పాడిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యువజన క్రీడ యోజన అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, తళ్ళమల హసేన్, చలమల నరసింహా, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రభాత వార్త, నడిగూడెం(సూర్యాపేట)

వ్యవసాయాన్ని ధ్వంసం చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని, చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబు హర్యానా సరిహద్దులోని కానారీలో 47 రోజులు నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగత్ సింగ్ దలైవాలా ప్రాణాలు కాపాడాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షంభవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరల చట్టం చేసి దలైవాల నిరాహార దీక్షను విరమింపజేసి అతని ప్రాణాలను కాపాడాలని. మొత్తం వ్యవసాయ రంగాన్ని కాపాడటానికి సమగ్రమైన శాసనం తేవాలని. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు కూడా సమగ్రమైన చట్టం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. నిజంగా కేంద్రానికి రైతుల పైన వ్యవసాయ కూలీల పైన వారి అభివృద్ధి పైన నిబద్ధత ఉంటే సంవత్సరానికి 200 రోజుల ఉపాధి పని కల్పించాలని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని ఆయన కోరారు దలైవాలకేమైనా జరిగితే దానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు రెమిడాల రాజు, బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సెమినార్ ను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



భారత రాజ్యాంగం పై కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ఆర్ఎస్ఎస్ వ్యక్తులు కుట్రపూరితంగా దాడి చేస్తున్నారని సూర్యాపేట పవర్ ప్రజాస్వామిక వేదిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు ఈనెల 19న సూర్యాపేట తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే 75 ఏళ్ల భారత రాజ్యాంగం గమ్యం గమనం అనే అంశంపై జరిగే సెమినార్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం సూర్యాపేట పట్టణం ఖమ్మం క్రాస్ రోడ్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్పదైన సామాజిక, ప్రజాస్వామ్య న్యాయ సూత్రంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన ఈ రాజ్యాంగం భారత ప్రజల యొక్క అదృష్టంగా భావించాల్సిన తరుణంలో కొంతమంది అంబేద్కర్ నీ, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ ప్రతి సందర్భంలో రాజ్యాంగ మారుస్తామంటూ మాట్లాడుతున్నారని ఈ చర్యలను భారత ప్రజలు ముక్తకంఠంతో ఎదుర్కొంటారని వారు తెలిపారు. జనవరి 19న జరిగే సెమినార్లో రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిజస్టిస్ సుదర్శన్ రెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య,సీనియర్ జర్నలిస్ట్ కే రామచంద్రమూర్తి, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, తదితరులు ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర ప్రజాస్వామిక వేదిక ప్రతినిధులు తండు నాగరాజుగౌడ్, కిరణ్ ముదిరాజ్, కుంచం చంద్రకాంత్ ,వీరేష్ నాయక్ ప్రకాష్ గౌడ్ ,శంకర్ గౌడ్, సతీష్, మల్సూర్ నాయక్, ఈశ్వర్ సింగ్ ,బొమ్మగాని వినయ్ గౌడ్, గడ్డం యాకోబురెడ్డి, మధుసూదన్ యాదవ్ ,బొజ్జ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ లో డాక్టరేట్ పొందిన పటేల్

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ పటేల్ నరసింహారెడ్డి స్పోర్ట్స్ లో డాక్టరేట్ సాధించారు. అమెరికాకు చెందిన మేరీ ల్యాండ్ రాష్ట్ర యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో సదరు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా నరసింహారెడ్డి డాక్టరేట్ అవార్డును స్వీకరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విలువైన సేవలను అందించారు. ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నతులుగా ఎదిగేందుకు ఆయన కృషి చేశారు. కొందరు విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు గా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేస్తున్నారు. మరి కొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు. స్పోర్ట్స్ లో పటేల్ నరసింహారెడ్డి ఒక్కరే ఈ అవార్డు సాధించటం విశేషం. నడిగూడెం, సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఫిజికల్ డైరెక్టర్ గా పని చేశారు. పదవి విరమణ



పొందిన అనంతరం కూడా తన వంతు సేవలను అందిస్తున్నారు. అవార్డు తీసుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని ఇప్పటికీ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు సూచనలు సలహాలు అందజేస్తున్నట్లు పటేల్ తెలిపారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు లెక్చరర్లు, ప్రధాన ఆచార్యులు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం

### ఎస్సై మహేందర్ నాథ్..

నూతనకల్.. జనవరి 12 ప్రభాతవార్త...

ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చని స్థానిక ఎస్సై మహేందర్ నాథ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దం తాల పల్లి ప్రధాన రహదారిపై వాహనదారులకు రోడ్డు ప్రమాదాల గురించి వివరించి రోడ్డు ప్రవ మాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి సూచించారు ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు






## మున్న ఎర్రయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్.. జనవరి 12 ప్రభాతవార్త.



.. మున్న ఎర్రయ్య అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆయన మృతి దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు నివాళులర్పించిన వారిలో భూ రెడ్డి సంజీవరెడ్డి జటంగి గణేష్ ఇమ్మారెడ్డి మహేష్ ఫజ్జుల సుదర్శన్ రెడ్డి నాగమల్లు గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నూతనకల్..జనవరి 12 ప్రభాతవార్త .



.. స్వామి వివేకానంద 162 జయంతిని ఆదివారం మండల కేంద్రంలో రైతు బజార్ చికెన్ సెంటర్ యజమాని గొడిశాల లింగరాజు రేణుక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ఆయన చూపిన మార్గంలో నేటి యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోల్కకొమరయ్య మద్ది సంజీవరెడ్డి కొంపెల్లి గంగాధర్ మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి నెహ్రూ తదితరులు ఉన్నారు

## దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గంగయ్య.

నూతనకల్... జనవరి 12 ప్రభాతవార్త..




. మాజీ మంత్రి ర్నారెడ్డి దామోదర్ రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కొరికి గంగయ్య యాదవ్ ఆదివారం సూర్యాపేటలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను జయప్రదం చేయాలి

తుంగతుర్తి.జనవరి.12. ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఈనెల 19న చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఉప్పుల మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న తుంగతుర్తి మండలం కొత్తగూడెం లోని దళిత బహుజన విప్లవనాయకుడు మారోజు వీరన్న స్మారక స్తూపం నుండి హైదరాబాదు వరకు చేపట్టేపాదయాత్రనుతెలంగాణ ఉద్యమకారులు. ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

# నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జనవరి 12 (ప్రభాతవార్త)

భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడిని నేటి యువత ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక వినయ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు భార్గవ్, ఆవుల ఏసు, గోళి శ్రీను, బత్తుల యశ్వంత్, ఆదిపాముల మల్లికార్జున్, అవిరేను రాజు, గోశిక స్వామి, బడుగు శ్రీరాములు, గోశిక బాలనరి ్సంహ, గోశిక నర్సింహ, గోశిక రవి, బడుగు కృష్ణ, గుర్రం పాండురంగం, కర్నాటి శ్రీశైలం తదితరులున్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో..

బిజెపి మండల, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద



జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, రామనగోని శంకర్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, బత్తుల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, దాసోజు భిక్షమాచారి, పాలకుర్ల జంగయ్య, రమనగోని దీపిక శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, పాండు, వంశీ, ఐలయ్య, పిల్ల బుచ్చయ్య, భాస్కర్, ఉబ్బు బుచ్చయ్య, రవి, వెంకటేశం, బాలరాజు, ప్రవీణ్, దామోదర్‌రెడ్డి, గణేష్, దుర్గయ్య తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దాడి హేయమైన చర్య

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 (ప్రభాతవార్త)

భువనగిరిలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ గుండాల దాడి చేయడం హేయమైన చర్య అని, దాడులను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ మండల అధయ క్షులు నర్రి నర్సింహ, మాజీ సర్పంచులు కట్టెల భిక్షపతి, పానుగోతు పాండురంగా నాయక్, నాయకులు చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం, బోడరాజు, రాచకొండ గిరి, సోమనబోయిన చందు, రాసాల వెంకటేశం, చిలివేరు శంకర్ తదితరులు ఆదివారం విలేకర్లతో మాట్లాడగుతూ శాంతియుతంగా దాడులను ఖండిస్తూ ధర్నా చేపట్టేందుకు వెళ్తున్న బిఆర్ఎస్



నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భౌతిక దాడులకు పాల్పడితే రానున్న రోజుల్లో ప్రజల చేతిలో ఘోర పరాజయం తప్పదన్నారు.

# 50 క్వింటాళ్ళ పిడిఎస్ పట్టివేత

మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణ శివారులోని ఈదులగూడ చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు వన్ టౌన్ ఇంచార్జ్ సి ఐ పి.నాగార్జున తెలిపారు. వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తన సిబ్బందితో తెల్లవారు జామున చౌరస్తా వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో సుమారు 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా అనుమానంతో వాహనాన్ని



స్వాధీనం చేసుకుని డ్రైవర్ రవి ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి పోతుగంటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామం నుండి ఆంధ్ర కు బియ్యం త రలిస్తున్నట్లుగా చెప్పినట్లు తెలిపారు. దీంతో ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.నాగార్జున తెలిపారు.

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన పూర్వ విద్యార్థులు

గుండాల ,జనవరి 12 ప్రభాతవార్త :

అంకిత భావంతో విధులు నిర్వహిస్తే సమాజంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా తప్పక గుర్తింపు లభిస్తుందని పలువురు నేతలు కొనియాడారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేసి ఇటీవలనే పదవి విరమణ పొందిన ఉపాధ్యా యులు ఎం. ఏ నహీం మహమ్మద్ కు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు .పూర్వ విద్యార్థి వీరసరపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి గార్లపాటి సోమిరెడ్డి మాట్లాడుతూ గుండాల ఉన్నత పాఠశాలలో 16 సంవత్సరాలు పని చేసి బదిలీపై వెళ్లిన నయీమ్ అహ్మద్ ఇటీవల పదవి విరమణ పొందిన సందర్భంగా గుండాల పూర్వ విద్యార్థులు అభినందన సభ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు .తల్లిదండ్రుల తర్వాత వారి భవిష్యత్తును దిద్దేది ఉపాధ్యాయులేనని, అటువంటి గురువులకు ఈ విధంగా సన్మానించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు .16 సంవత్సరాలు గుండాల పాఠశాల లో పనిచేసి ఎంతోమంది విద్యార్థిని ,విద్యార్థులను తీర్చిదిద్దిన నయీమ్ మహమ్మద్ సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు బ్యాచుల వారీగా పూలమాలతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారు లు మన్నే అగ్గి



రాములు, తీపి రెడ్డి గోపాల్ రెడ్డి,ఆలేటి సంజీవరెడ్డి, మన్నే అంజయ్య,మంచువెంకటాచలం, యాదవ రెడ్డి ,జానకి రాములు, దుబ్బాక నరసింహ రెడ్డి ,చొప్పరిపరమేష్, సత్యనారాయణ, జక్కుల బిక్షమయ్య, రామ్ దయాకర్ రెడ్డి, నజీర్ అహ్మద్ ,పొన్నగాని కృష్ణమూర్తి ,శ్రీపతి నరేందర్ ,బాసెట్టి విష్ణు, అట్లా విష్ణు వర్ధన్ రెడ్డి, పట్ల రమేష్ ,దాచశ్రీనివాస్, ఎండి షర్పద్దీన్, దేవన బోయిన ఐలయ్య అన్నేపర్తి బిక్షం ,ఇమ్మిడిదశరథ కునగల్ల మల్లేష్, బోనాసి కొండయ్య, చిందం ప్రకాష్, వంగూరు గోవిందు, ఎండి సలీం ,శ్రీపతి సత్యనారాయణ ,వంగూరి లింగయ్య ,శ్రీపతి సుభాష్, లగ్గాని నరసింహ, వంగూరు లింగయ్య, పులి నరసయ్య ,సూరిగెల రమేష్, ఖమ్మంపాటి వీరస్వామి, రాము, దేవన బోయిన లింగయ్య, ఎండి అబ్బాస్, అన్నేపర్తి యాదగిరి, బ్రహ్మచారి, బిక్షపతి ,,బయ్యని శ్రీనివాస్, కుక్కల నరసయ్య, అట్ల మల్లారెడ్డి ,దొర్నాల రమేష్ చంద్రగిరి శారదా, అల్వాల వెంకన్న, వంగూరు మల్లేష్, నెవూరి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దశదిన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జనవరి 12

: అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవ రెడ్డి దశదిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆదివారం హాలియాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, పేరూరు దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి, మల్లారెడ్డి, బెదుదురు వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల సైదులు, షరీఫ్, దుండిగల శ్రీను, రిక్కల పెద వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ శబరీయాత్రకు వెళ్లిన మురళి గురుస్వామి

చౌటుప్పల్, జనవరి 11 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి తన 35వ శబరిమలై యాత్రను తన శిష్య బృందంతో కలిసి ఆదివారం ఇరుముడి కట్టుకుని బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, ట్రినిటీ పాఠశాలల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుర్రం వెంకటేశం, కామిశెట్టి చంద్రశేఖర్, చింతల సాయిలు, అంతటి రాము, అనిల్, దోర్నాల పాండు, బోరెం రాజశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, రమణ, మల్లికార్జున్; శ్రీను, రమణయ్య, ఏడుకొండలు తదితరులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో సక్రాంతి ముగ్గుల పోటీలు

చౌటుప్పల్, జనవరి 12 (ప్రభాతవార్త)



అఖిలభారత మహిళా సంఘం, భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిధిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, రైతు సంఘం రాష్ట్ర నాయులు బూర్గు కృష్ణారెడ్డిలు పాల్గొని ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతును అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, ఎండి.ఖయ్యూం, మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్డ అండాలు, చింతకింది శారద, ఎండి.కాసీం, కాలనీ వాసులు తదితరులున్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 (ప్రభాతవార్త)

స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, బచ్చనగోని దేవేందర్ యాదవ్, భాస్కర నర్సింహ, బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, మందుగుల బాలక్రిష్ణ, కొనరెడ్డి నర్సింహ, జక్కిడి చంద్రారెడ్డి, పాశం కృష్ణ, తెలంగాణ భిక్షం, పేర రమేష్, చిలువేరు అంజయ్య, రాపర్తి సురేష్, సూరపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, రాసాల యాదయ్య, వంగరి రఘు, బాకారం నాగరాజు, లక్ష్మీనారాయణ, సూరపల్లి శివాజీ, జవహర్, గిరి, భిక్షపతి, మహేందర్‌రెడ్డి, వెంకటేశం, ఆంజనేయులు, గూడూరు మంజునాథ్‌రెడ్డి, గునిగంటి రాజు, బద్దుల యాదగిరి తదితరులున్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథము ప్రచారం

*పెద్దవూర జనవరి 12 ప్రభాతవార్త*

: రాబోయే ఉత్తరాయణం, బోగి, సంక్రాంతి పండుగల విశిష్ఠత ను తెలియజేయడానికి నల్గొండ జిల్లా, పెద్ద వూర మండలం లోని చలకుర్తి, తుంగ తుర్తి గ్రామాలలో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గురువు గారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు..భోగి సంక్రాంతి ల విశిష్టత వివరణ: భగవద్గీత జ్ఞానం ప్రకారం "క్రాంతి అంటే తిరుగుబాటు" అని, సంక్రాంతి అంటే మనిషి లోని దుర్గుణాల పై తిరుగు బాటు" అని , సుఖ భోగ వాంఛ లను అగ్ని కి ఆహుతి చేయాలని బోగి మంటలు అనే అగ్ని లో కోరికలు, సకల కర్మలు కాల్చివేసెందుకు గుర్తు అని తెలుసుకోవాలి.. కోరికలు, కర్మలు పూర్తిగా లేకుండా పోతే ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుంది . కాబట్టి సంక్రాంతి ని పెద్ద పండుగ అంటారని తెలియజేసారు. దక్షిణాయణం లో చివరి రోజును బోగి పండుగ అంటారు, కర్మలు అనే కట్టెలు కాలిపోవాలి అని భోగి రోజున కట్టెలు కాలుస్తారు., అలా అనేక జన్మల కర్మలను కాల్చుకుని యోగులు ఉత్తరాయణం లో మోక్షం పొందుతారు... కాబట్టి దైవ జ్ఞానం తెలుసుకుని ప్రజలందరూ జ్ఞానులు గా , యోగులుగా మారి జ్ఞానాగ్ని తో కర్మలు కాల్చుకోవాలి అనే ఈ పండుగల అంతరార్ధం అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మార్గశిర మాసం శిరస్సు లో ఆత్మ జ్ఞానం కలుగడం అని పుష్య మాసం లో పువ్వులు వికసించినట్లు సంపూర్ణం బుద్ధి వికాసానికి గుర్తు , సంపూర్ణ జ్ఞానం కలిగిన ప్పుడే మోక్షం లభిస్తుందని తెలియాలి.. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదికనల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం గారు, మేకల చంద్రమోళి , సైదులు పరమేష్,చక్రధర్, నాగరాజు,రవి, దైద శ్రీను, వెంకటమ్మ, సరిత, సింధు లు పాల్గొన్నారు..

# మెండే నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

*పెద్ద అడిశర్లపల్లి,12 జనవరి, ప్రభాత వార్త:*

ప్రమాదవశాస్తూ గాలిపటాలు ఎగరేస్తూ బాలుడు మృతి చెందడంతో మండల కేంద్రంలో విషాదఛాయలు నెలకొన్నాయి, పీఏ పల్లి మండల కేంద్రానికి చెందిన మెండే నరసింహ తనయుడు మెండె సాగర్మాదవి కుమారుడు మెండె బన్నీ 12సం, హైదరాబాదులో గాలిపటాలు ఎగరేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి మేడ పై నుంచి కింద పడి చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువనేత, సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి బాలుడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, బోల్లిగొర్ల కొండలు, వంగాల శ్రీనివాస్ రెడ్డి,గొర్ల శ్రీనివాస్, ధర్మపురం శ్రీనివాస్, గణపురం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి కానుకగా ఆడపడుచులకు వర్కింగ్ ఆర్డర్లు

*అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:*

గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్రం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పనిచేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీల నూతన నిర్మాణం కొరకు మంజూరైన ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధుల వర్కింగ్ ఆర్డర్లను సంక్రాంతి కానుకగా ఆడపడుచులకు పార్టీ మండల అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ఆడపడుచులకు అభివృద్ధి పనుల వర్కింగ్ ఆర్డర్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు మాగి నరేష్, నాయకులు మందాడి రంగారెడ్డి, హనుమంతు వెంకటేశ్వరరావు, కనగాల వీరయ్య, దారావత్ సైదులు, హాటియా నాయక్,బాబు నాయక్,వేదాంతరావు, మట్టపల్లి రామకోటయ్య,కంటూ వేణు,గొట్టుముక్కల బాబురావు,గద్దె రామారావు,వేటూరి రమేష్,పల్లె చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:*



నిరసన తెలిపే హక్కులను కాలరాస్తూ పోలీసులతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుస్తు అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షులు నల్లా భుపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం పోలీసుల చేసిన ముందస్తు అరెస్ట్ లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయమంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎప్పుడు వస్తుందని ప్రశ్నించినందుకు శనివారం భువనగిరి లోనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయించిన కాంగ్రెస్ నాయకులను తమ పార్టీ విడిచిపెట్టదని హెచ్చరించారు.ఆ దాడిని ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలో పోలీసులు అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం అమానుషమన్నారు.కచ్చితంగా రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని స్థానిక ఎలక్షన్లో పూర్తిస్థాయిలో టిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని జోష్యం చెప్పారు.కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేరలేదని అలాంటి సందర్భాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోరని రాష్ట్రంలో అసమర్ధ కాంగ్రెస్ పాలన నడుస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వకపోయినా ప్రజల పక్షాన పోరాడుతూ వారి సమస్యలను నిత్యం బహిర్గతం చేస్తూ పరిష్కరించే దిశగా పార్టీ పూనుకుందని అలాంటి చర్యలకు కాంగ్రెస్ అడ్డుకట్ట వేస్తూ ముందస్తు అరెస్టు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించే తత్వాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఎండి అప్జల్,పార్టీ సీనియర్ నాయకులు పి. వీరయ్య,బెల్లంకొండ ఏడుకొండలు,పల్లెపు శ్రీను,మారేపల్లి చార్లెస్,హుస్సేన్,నేలకుర్తి మహేష్ ,ఎబి శివ తదితరులను అరెస్ట్ చేశారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మునగాల జనవరి 12 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రంలో స్థానిక పబ్లిక్ స్కూల్లో 2003 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత వేదికగా కలుసుకోవడం అనందదాయకంగా ఉందన్నారు. చిన్ననాటి విద్యాభ్యాస తీపి గుర్తులు నెమరు వేసుకోవడం ఒకరి ఒకరి యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులను గౌరవంగా సన్మానించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం జీవితంలో మర్చిపోని విధంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జీవిత గమనంలో జరుగుతున్న సంఘటనలు వారి జీవనశైలి పై వేదికలో కలిసిపంచుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు తీపి గుర్తులుగా 2003 2004 జ్ఞాపికలు పంచుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు సుభాష్ చంద్రబోస్ గోపాలరావు సత్యనారాయణ సంజీవరెడ్డి విద్యార్థులు బసవయ్య పుల్లయ్య రఘు కుమార్ రాకేష్ సుమన్ సుధీర్ ఉపేంద్ర చారి రఫీ తదితరులు పాల్గొన్నారు


# బీజేపీ మండల అధ్యక్షుడిగా పీక వెంకన్న

*చిట్యాల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన పీక వెంకన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చిట్యాల మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గతంలో మండల ఉపాధ్యక్షుడిగా, వివిధ పదవుల్లో పని చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ కట్ట సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత దేశ చైతన్యానికి స్ఫూర్తి స్వామి వివేకానంద

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త :*



భారతదేశ యువత చైతన్యానికి స్ఫూర్తి, దిక్సూచి స్వామి వివేకానంద అని స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి లు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ఇందిరా చౌక్ సమీపంలో గల వివేకానంద కాంస్య విగ్రహానికి సీనియర్ పాత్రికేయులు నూకల నరేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి దేశం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మన దేశ చరిత్ర మరువని మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని వారు ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని భారతీయ సంస్కృతిక మూలాలను దేశ ఖ్యాతిని కాపాడుకోవాలని కోరారు. గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,గెల్లి అప్పారావు, కుక్కడపు రామ్మోహన్ రావు, అంకతి అప్పయ్య, బొంత రామిరెడ్డి, తండు సైదారత్నం, పోట్టుముత్తు దయానంద్, సోమలక్ష్మి,పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు,కోటా సూర్య ప్రకాష్ రావు, మాశెట్టి అనంత రాములు తదితరులు పాల్గొన్నారు..

# ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు పంపిణీ

*మునగాల జనవరి 12 ప్రభాతవార్త*

ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోసంక్రాంతి పండుగ సందర్భంగా చిలంచర్ల. హరికృష్ణ జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీకాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలైన పండగల్లో ఒకటైన సంక్రాంతి సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.సంక్రాంతి కి మహిళలు వివిధ రకాల రంగులతో ముగ్గులు వేస్తూ వాకిళ్ళ ముందు ఆకర్షణీయంగా ముగ్గులు వేయడం ఆచారం. అందులో భాగంగా మహిళల పోటీ తత్వం ఏర్పడే విధంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు గెలుపు ఓటమిలను సమారంగా స్వీకరించాలన్నారు. విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు చిలంచర్ల .ప్రభాకర్ ఉప్పుల.యుగంధర్ రెడ్డి ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య రిటైర్డ్ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ సామాజిక కార్యకర్త గంధం. సైదులు ,నల్లపాటి. నాగరాజు.హరికిషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన బిజెపి అధ్యక్షుడిగా వీరబాబు

*నడిగూడెం, జనవరి 12, ప్రభాతవా*

భ్రారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గా మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన బండారు వీరబాబు ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడి గా ఎన్నికైన వీరబాబు మాట్లాడుతూ... ఒక జాతీయ పార్టీ కి మండల అధ్యక్షులు గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో మండల పార్టీ పగ్గాలు అప్పగించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కు ధన్యవాదములు తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల వరకు పార్టీ ని బలోపేతం చేస్తూ అత్యధిక గ్రామ పంచాయతీ లను కైవసం చేసుకోవడానికి ఒక ప్రణాళిక రచించి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను నియమించి ఆ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించు కుంటామని ఆయన అన్నారు.

# బిజెపి మండల నూతన అధ్యక్షుడిగా చింతకుంట సతీష్ అనంతగిరి

*జనవరి 12 ప్రభాత వార్త:*

బిజెపి పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తాను చేసిన కృషికి గుర్తింపుగా బాధ్యతలు ఇచ్చినందుకు బొబ్బ భాగ్యరెడ్డి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని,అందరి సహకారంతో బీజేపీ పార్టీని గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికైన చింతకోట్ల సతీష్ ను జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి తోపాటు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.

# ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదపడుతాయి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, జనవరి 12 (ప్రభాతవార్త)*

క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలి కితీసే ందుకు క్రీడలు ఎంతో దోహ దప డుతాయని మి ర్యా లగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రె డ్డి(బి ఎల్ఆర్)అన్నారు. ఆదివ ారం ఎన్‌విఆర్ మిత్ర బృంధం అధ్వ ర్యంలో స్థానిక ప్రభు త్వ జూనియర్ కళాశాలలో మిరా ్యలగూడ నియోజకవర్గస్థాయి నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభకనబర్చి రాష్ట్ర,జ ాతీయస్థాయిల్లోరాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా క్రీడాకారులకు టీషర్టు అందజేసి నిర్వహకులు వేణుగో పాల్‌రెడ్డి, అశోక్‌నాయక్‌లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఫౌం డేషన్ సభ్యులు అడోత్ అశో క్‌నాయక్, కౌన్సిలర్లుముదిరెడ్డి నర్సి రెడ్డి, రవినా యక్, చల్లా నాగ మ్మవె ంకన్నయ ాదవ్, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, పిపి మట్టపల్లి శ్రీధర్‌గౌడ్, ఎన్‌విఆర్ ఆర్గనైజింగ్ సభ్యులు ధనావత్ నాగునాయక్, గడగోజు అశోక్‌చారి, గుడిపాటి కృష్ణ, అనిల్‌కుమార్, శ్రీధర్, లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.





# అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించింది

**రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్**

*నేరేడుచర్ల జనవరి 12 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సరికొత్త రికార్డు సృష్టించిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు, ఆయన నేరేడుచర్ల లో 18.57 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం హెలిప్యాడ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతోపాటు రాష్ట్ర క్యాబినెట్ 24 గంటలు 365 రోజులు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వివరించారు, రాష్ట్రంలో సంవత్సర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుత విజయాలు సాధించిందన్నారు, అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు, అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు, గతంలో పంపిణీ చేసిన రేషన్ బియ్యం కూడా బ్లాక్ మార్కెట్లోకి తరలించి నిరుపేదలకు ఉపయోగపడకుండా చేశారని ఆరోపించారు, వచ్చే నెల నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందించనున్నట్లు వెల్లడించారు, గతంలో ఏ ప్రభుత్వ హయాంలో పండించిన విధంగా ఈ సంవత్సరం 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి రికార్డులు సృష్టించిందని, పండించిన ధాన్యాన్ని కూడా సమర్థవంతంగా కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా చెల్లించినట్లు తెలిపారు, ఆయన రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో జీవించాలని ఆకాంక్షించారు,

# కొనసాగుతున్న సంక్రాంతి సీమాంధ్ర వాహనాల రద్దీ

*చౌటుప్పల్, జనవరి 12 (ప్రభాతవార్త)*



సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా గత మూడు రోజులుగా వాహనాల రద్దీ కొనసాగుతుంది. హైద్రాబాద్ నగర శివారు ప్రాంతం నుంచి కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. ఆదివారం నుంచి కార్యాలయాలకు సెలవులు కావడం.. తమ సొంత ఇండ్లల్లో సోమ, మంగళ వారాల్లో బోగి, సంక్రాంతి పర్వదినాలు జరుపుకునేందుకు ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని రాచకొండ సిపి సుదీర్‌బాబు ఆదేశాల మేరకు యాదాద్రి జోన్ డిసిపి రాజేష్ చంద్ర, రాచకొండ ట్రాఫిక్ డిసిపి సుర్కంటి మల్లారెడ్డిల ఆధ్వర్యంలో ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్‌రెడ్డిలు నిత్యం ట్రాఫిక్‌ను సమీక్షిస్తూ పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలో సైతం ఎన్నడూ లేని విధంగా అత్యవసర పరిస్థితుల్లో రోడ్లపైకి ప్రజలు రావాలని, వాహనాల రద్దీని ప్రతి ఒక్కరు పరిగణలోకి తీసుకుని పోలీసులకు సహకరించాలని ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి దండోరా వేయించడంతో పట్టణ ప్రజలు కొంత మేర రోడ్లపైకి రాకుండా ఉన్నారు. జాతీయ రహదారిపై మండల సరిహద్దు దాటేంత వరకు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్‌తో పాటు పలువురు ఎస్ఐలు, పెద్ద ఎత్తున పోలీసు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా సీమాంధ్రులు సొంత ఇండ్లకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# అరెస్టుల పర్వం

**బిఆర్ఎస్ కార్యాలయంపై దాడితో అప్రమత్తమైన పోలీసులు**

**బిఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్టు**

**ధర్నాకు తరలకుండా అడ్డగింపు**

**హామీలు అమలు చేయకపోగా హౌస్ అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికం**

**పోరాటం ఆగదన్న భారత రాష్ట్ర సమితి నాయకులు**

**దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకత్వం ఆందోళనకు పిలుపునిచ్చింది. పరిస్థితి చేదాటుతుందేమోనని శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందేమోనని భావించిన పోలీసులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఎక్కడికి అక్కడ భారత రాష్ట్ర సమితి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను సైతం అరెస్ట్ చేసి ఆందోళనకు దిగకుండా కట్టడి చేయగలిగారు. వివిధ మండల కేంద్రాల్లో ఆందోళనకు సిద్ధమవుతున్న పార్టీ శ్రేణులను పోలీస్ స్టేషన్కు పిలిపించి అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు శనివారం భువనగిరి బారాస కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా బోనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆశ్రయించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భువనగిరి బారాస పార్టీ కార్యాలయం పై దాడి చేస్తూ నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారము ఆందోళనకు సిద్ధమైన భారత రాష్ట్ర సమితి శ్రేణులందరినీ ఎక్కడికి అక్కడ అరెస్టులు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవును పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులను నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న బడుగులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. దాడులు చేసిన వారిని అరెస్టు చేయలేక ప్రభుత్వానికి పోలీసులు వత్తాసు పలకటం ఎంత మేరకు సమంజసంమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా ఆందోళన ప్రశాంత వాతావరణంలో చేస్తున్న బారాస శ్రేణులను హౌస్ అరెస్టులు చేయడం అన్యాయం అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అరెస్ట్ చేసి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేశారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను నల్లగొండలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ని కూడా హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కర్నే ప్రభాకర్ బీబీనగర్ పోలీస్ స్టేషన్లో ధర్నా చేపట్టారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి శ్రేణుల అరెస్టుల పర్వం జరిగింది. భువనగిరి జిల్లా కేంద్రంలో కూడా ఆందోళనకు సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులు అప్రమత్త మయ్యారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు కృషి చేశారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపే అధికారం ప్రతిప క్షాలకు ఉందని కాంగ్రెస్ చేసిన మోసాలపై భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శించడం జీర్ణించుకోలేక దాడులకు పాల్పడ్డారన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఆందోళనలు చేపడుతుంటే అణిచివేతకు పాల్పడటం ప్రజలు గమనిస్తున్నారని అతను చూసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారన్నారు. దాడులు చేయడం ఇందిరమ్మ పాలన అని అన్నారు. కాంగ్రెస్ గూండాలు దాడులతో ఎంతో కాలం మనుగడ సాగించలేరన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో చాలాచోట్ల ముందస్తుగా భారత రాష్ట్ర సమితి శ్రేణులను పోలీసులు అరెస్టులు చేశారు.

